A

PROJECT REPORT ON

# PRIESTS IN THE BIBLE

Submitted In Partial Fulfillment of the Requirement for the

Award of the

MASTER OF DIVINITY

IN

MINISTRY

BY

BOLUGUMATI VIDYASAGAR

(Register No: KBIIMD19403)

TO

KARUNYA BIBLE INSTITUTE INTERNATIONAL

(Affiliated with IICM, USA/INDIA )

GUDIVADA, KRISHNA DISTRICT, ANDHRA PRADESH

2018 - 2020

# CERTIFICATE

This is to certify that dissertation entitled "PRIESTS IN THE BIBLE embodies the original work done by BOLUGUMATI VIDYASAGAR (Regd.No: KBIIMD19403) under the Guidance of Dr.Nelapati Samuel (Karunya Gospel Ministries, Gudivada) in the partial fulfillment of the requirement for the award of the MASTER OF DIVINITY in ministry, Karunya Bible stitute Internation Affiliated with IICM, USA/INDIA, Gudivada during the academic year 2018-2020.

Signature of the Student:

Name: BOLUGUMATI VIDYASAGAR

Regd.No. KBIIMD19403

Signature of the Guide :

Name : Rev. Dr. Nelapati Samuel

Designation: Founder and President

Karunya Gospel Ministries

Gudivada.

# ACKNOWLEDGEMENTS

At the outset, I would like to give thanks to God for His Great help and enabling Grace in this project work and also extend my thanks to Karunya Bible institute international. Especially I give thanks to the Director and family who graciously allowed me to study the Master Divinity course in their college. Their encouragement and prayers brought lots of contribution toward the completion of the Degree of Master in Divinity. without their help this project work would be undone. In the long run, I would like to thank my Godly parents for their fervent prayer and financial help toward this project. I greatly acknowledge this work as a great help and guide in my Christian life. I have a great desire and aspiration to know more about the teaching of God's word and to experience in my daily Christian life.

Amen!

BOLUGUMATI VIDYASAGAR

# DECLARATION

I hereby declare that this dissertation entitled "PRIESTS IN THE BIBLE embodies the original work done by me in partial fulfillment of the requirement for the award of the degree of Master of Divinity in Ministry under the esteemed guidance of Dr. Nelapati Samuel. (Karunya Gospel Ministries, Gudivada) I also declare that this project is the result of my own effort and it has not been submitted to another university or any other institution for the award of any Degree or Diploma.

Place:

Date:

# INDEX

## (విషయ సూచిక)

(1). బైబిల్ నందున్న యాజకులు (రిఫరెన్స్ లతో ).

(2). వీరి జీవిత వివరణ బైబిల్ నందు ప్రస్తావించుటలో దేవుని ఉద్దేశ్యం.

(3). వీరి గురించి మంచి మరియు చెడు విషయములు.

(4). వీరి జీవితాల నుండి నేను గ్రహించిన విషయములు.

(5). నన్ను ప్రభావితం చేసిన వ్యక్తి జీవితం.

(6). నేను పోల్చుకోగలిగిన వారి జీవితం.

(7). వీరి జీవిత కాలంలో వీరిని ప్రభావితం చేసిన విషయములు.

(8). వీరి జీవితాల నుండి నేను ఇతరులకు బోధించే విషయములు.

(9). ఈ బైబిల్ స్టడీ నాకు ఉపయోగ పడిన విధానము.

(10). అవగాహన ముగింపు.

**ఉపోద్ఘాతం :**

*'యాజకుడు' అంటే యాజకత్వము చేసేవాడు అని అర్థము. యాజకుడు చేసే పనిని అంటే అతడు చేయాల్సిన విధిని 'యాజక ధర్మము' అని అంటారు. అయితే బైబిల్లో సేవకుడు, సేవ అనే పదాలు కూడా యాజకుడు, యాజకత్వము పదాలకు పర్యాయ పదాలుగా ఉపయోగించడం జరిగింది. ఇంగ్లీషులో 'ప్రీస్ట్' లేదా 'మినిస్టర్' అని ప్రీస్ట్ హుడ్' లేదా 'మినిస్ట్రీ' అనే పదాలు ఉపయోగించబడ్డాయి. ఇక్కడ యాజకత్వము లేదా సేవ చేయడం అంటే మహోన్నతుడైన దేవునికి చేయడం. మరి అంతటి సర్వోన్నతుడైన దేవునికి సేవ చేయాలంటే దానికి తగిన అర్హత కూడా ఉండాలి కదా! మరి ఆ అర్హతలు ఏమిటో? ఆ యాజకులు ఎవరో? ఆ యాజక ధర్మమేమిటో? ఒకసారి మనం బైబిల్లో పరిశోధన చేద్దాం!*

**పాత నిబంధనలో లేవీయులు మాత్రమే యాజకులు :**

*ఇశ్రాయేలీయుల 12 గోత్రాలలో లేవీ గోత్రము ఒకటి. ఆ గోత్రానికి చెందినటువంటి ప్రజలను మాత్రమే దేవుడు యాజకులుగాను, ప్రధాన యాజకులనుగాను దేవుని సేవ చేయుటకు ఎన్నుకున్నాడు. "ఇదిగో నేను ఇశ్రాయేలీయుల మధ్య నుండి లేవీయులైన మీ సహోదరులను తీసికొనియున్నాను; ప్రత్యక్షపు గుడారము యొక్క సేవచేయుటకు వారు యెహోవా వలన మీకప్పగింపబడియున్నారు. కాబట్టి నీవును నీ కుమారులును బలిపీఠపు పనులన్నిటి విషయములోను అడ్డతెరలోపలి దాని విషయములోను యాజకత్వము జరుపుచు సేవచేయవలెను." (సంఖ్యా 18:6,7).*

*“ఇశ్రాయేలీయులు పాపము తగిలి చావకుండునట్లు వారు ఇక మీదట ప్రత్యక్షపు గుడారమునకు రాకూడదు. అయితే లేవీయులు ప్రత్యక్ష గుడారము యొక్క సేవ చేసి, వారి సేవలోని దోషములకు తామే ఉత్తరవాదులై యుందురు. ఇశ్రాయేలీయుల మధ్యను వారికి స్వాస్థ్యమేమియు ఉండదు. ఇది మీ తరతరములకు నిత్యమైన కట్టడ." (సంఖ్యా 18:22,23)*

*“నేను కరుణా పీఠము మీద మేఘములో కనబడుదును గనుక నీ సహోదరుడైన అహరోను చావకయుండునట్లు అతడు మందసము మీది కరుణా పీఠము ఎదుటనున్న అడ్డుతెరలోపలికి ఎల్లప్పుడును రాకూడదని అతనితో చెప్పుము.” (లేవీ 16:2).*

*“సంవత్సరమునకు ఒకసారి ఇశ్రాయేలీయుల సమస్త పాపములను బట్టి వారి నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయుటకు ఇది మీకు నిత్యమైన కట్టడ." (లేవీ 16:34) “మరియు అతడు యాజకుల నిమిత్తమును సమాజము నిమిత్తమును ప్రాయశ్చిత్తము చేయవలెను.” (లేవీ 16:33; హెబ్రీ 9:7 ). అయితే లేవీయులకు ఏ అర్హత ఉందని దేవుడు వారిని ఎన్నుకున్నాడు? కేవలం దేవుని కృప, దయచేతనే వారికి ఈ బాధ్యత అప్పగించబడింది.*

*"దయచేతనే మీ యాజకత్వపు సేవ నేను మీకిచ్చియున్నాను; అన్యుడు సమీపించిన యెడల మరణ శిక్షనొందును." (సంఖ్యా 18:7బి). అయితే మరి ఆ యాజకులు, ప్రధాన యాజకులు చేయాల్సిన పని అంటే యాజక ధర్మము ఏమిటో మనం తెలుసుకుందాం!*

*"ప్రత్యక్షపు గుడారము యొక్క సేవచేయుటకు వారు యెహోవా వలన మీకప్పగింపబడియున్నారు. కాబట్టి నీవును నీ కుమారులును బలిపీఠపు పనులన్నిటి విషయములోను అడ్డతెరలోపలి దాని విషయములోను యాజకత్వము జరుపుచు సేవచేయవలెను." (సంఖ్యా 18:6,7). "మరియు ప్రతి యాజకుడు దీనదినము సేవచేయుచు, పాపములను ఎన్నటికిని తీసివేయలేని ఆ బలులనే మాటి మాటికి అర్పించుచు ఉండును." (హెబ్రీ 10:11) "ప్రతి ప్రధాన యాజకుడును మనుష్యులలో నుండి యేర్పరచబడినవాడై, పాపముల కొరకు అర్పణలను బలులను అర్పించుటకు దేవుని విషయమైన కార్యములు జరిగించుటకై మనుష్యుల నిమిత్తము నియమింపబడును." (హెబ్రీ 5:1). "ఇవి ఈలాగు ఏర్పరచబడినప్పుడు యాజకులు సేవచేయుచు, నిత్యమును ఈ మొదటి గుడారములోనికి వెళ్లుదురు గాని సంవత్సరమునకు ఒక్కసారి మాత్రమే ప్రధాన యాజకుడొక్కడే రక్తము చేతపట్టుకొని రెండవ గుడారములోనికి ప్రవేశించును. ఆ రక్తము తన కొరకును ప్రజల అజ్ఞానకృతముల కొరకును అతడర్పించును." (హెబ్రీ 9:6,7).*

*అంటే యాజకులు మొదటి ఆవరణములో ఉండి ప్రజల నిమిత్తము బలులు, అర్పణలు అర్పించుచు సేవచేయుదురు. ప్రధాన యాజకులు సంవత్సరానికి ఒక్కసారి మాత్రమే అతిపరిశుద్ధ స్థలమైన రెండవ గుడారములోనికి ప్రవేశించి తన కొరకును, యాజకుల కొరకును, ప్రజలందరి కొరకును బలులు అర్పించును. ఇదియే పాతనిబంధనలో చెప్పబడిన యాజక ధర్మము.*

## క్రొత్త నిబంధనలో యాజకులు ఎవరు?

పాత నిబంధనలో లేవీయులు మరియు అహరోను సంతతి వారు యాజకులుగా ఉన్నారు. మరి క్రొత్త నిబంధనలో యాజకులు గాని యాజక ధర్మము గాని ఉన్నదా? ఒకసారి గమనిద్దాం! "అయితే క్రీస్తు రాబోవుచున్న (కలిగియున్న) మేలుల విషయమై ప్రధాన యాజకుడుగా వచ్చి, తానే నిత్యమైన విమోచన సంపాదించి, హస్తకృతము కానిది, అనగా ఈ సృష్టి సంబంధము కానిదియు, మరి ఘనమైనదియు, పరిపూర్ణ మైనదియునైన గుడారము ద్వారా, మేకల యొక్కయు కోడెల యొక్కయు రక్తముతో కాక, తన స్వరక్తముతో ఒక్కసారే పరిశుద్ధ స్థలములో ప్రవేశించెను." (హెబ్రీ 9:11,12) "నిజమైన పరిశుద్ధ స్థలమునుపోలి హస్తకృతమైన పరిశుద్ధస్థలములో ప్రవేశింపలేదు గాని, యిప్పుడు మనకొరకు దేవుని సముఖమందు కనబడుటకు పరలోకమందే ప్రవేశించెను." (హెబ్రీ 9:24)

అంటే నూతన నిబంధనలో యేసుక్రీస్తు ప్రభువులవారు మన 'ప్రధాన యాజకుడుగా ఉన్నాడు. పరిశుద్ధాత్ముడు తన భక్తుల చేత తన సంఘమును గురించి విశ్వాసులను గురించి పలికించిన మాటలను గమనించండి- "అయితే మీరు చీకటిలో నుండి ఆశ్చర్యమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచినవాని గుణాతిశయములను ప్రచురము చేయునిమిత్తము, ఏర్పరచబడిన వంశమును,రాజులైన యాజకసమూహమును, పరిశుద్ధ జనమును, దేవుని సొత్తయిన ప్రజలునై యున్నారు." (1 పేతురు 2:9).

*నూతన నిబంధనలో యేసు ప్రభువు ప్రధాన యాజకుడుగాను, సంఘము అనగా విశ్వాసులు యాజకులుగాను నియమించబడినట్లుగా గమనించవచ్చును. పాత నిబంధనలో లేవీయులే యాజకులు. "మన ప్రభువు యూదా సంతానమందు జన్మించెననుట స్పష్టమే; ఆ గోత్ర విషయములో యాజకులను గూర్చి మోషే యేమియు చెప్పలేదు." (హెబ్రీ 7:14) అలాగే సంఘము విషయానికి వస్తే క్రైస్తవులు ఏ గోత్రమునకు చెందినవారు కాదుగదా! అంటే ఇక్కడ యాజకులు లేవీయులు కాదు, మార్చబడ్డారు.*

*"యాజకులు మార్చబడిన యెడల అవశ్యముగా యాజక ధర్మము సహా మార్చబడును." (హెబ్రీ 7:12) లేవీయుల క్రమములో గాకుండా వచ్చిన యాజకుల యొక్క యాజక ధర్మమేమిటో ఇప్పుడు మనం గమనిద్దాం! "ఈయన (క్రీస్తు) నిరంతరము ఉన్నవాడు గనుక మార్పులేని యాజకత్వము కలిగిన వాడాయెను. ఈయన తన ద్వారా దేవుని యొద్దకు వచ్చువారి పక్షమున, విజ్ఞాపనము చేయుటకు నిరంతరము జీవించుచున్నాడు గనుక వారిని సంపూర్ణముగా రక్షించుటకు శక్తిమంతుడై యున్నాడు." (హెబ్రీ 7:24,25) అంటే క్రీస్తు తన యాజక ధర్మము చొప్పున విశ్వాసులైన మనము దేవునిచే అంగీకరించబడుటకు విజ్ఞాపనము చేయుచున్నాడు. మరి విశ్వాసులమైన మన యొక్క యాజక ధర్మము ఏమిటో చూద్దాం - "యేసుక్రీస్తు ద్వారా దేవునికి అనుకూలములగు ఆత్మ సంబంధమైన బలులనర్పించుటకు పరిశుద్ధ యాజకులుగా ఉండునట్లు, మీరును సజీవమైన రాళ్లవలె నుండి ఆత్మసంబంధమైన మందిరముగా కట్టబడుచున్నారు." (1 పేతురు 2:5)*

ఇక్కడ విశ్వాసులమైన మనము మన యొక్క యాజక ధర్మము ప్రకారము ఆత్మసంబంధమైన బలులను అర్పించాలని వాక్యము సెలవిస్తోంది. మరీ మనం ఏవిధంగా ఆత్మసంబంధమైన బలులనర్పించగలం? ఈ విషయమై పౌలు భక్తుడు ఏమంటున్నాడో గమనించండి!

"అన్యజనులు అను అర్పణ పరిశుద్ధాత్మ వలన పరిశుద్ధపరచబడి ప్రీతికరమగునట్లు, నేను సువార్త విషయమై యాజక ధర్మము జరిగించుచు, దేవుని చేత నాకు అనుగ్రహింపబడిన కృపను బట్టి, అన్యజనుల నిమిత్తము యేసు క్రీస్తు పరిచారకుడనైతిని." (రోమా 15:15,16)

అంటే ఆత్మసంబంధమైన బలులనర్పించడం అంటే సువార్త ద్వారా అన్యజనుల ఆత్మలను సంపాదించి దేవునికి అర్పించడమే! ఇదియే మనకున్న యాజక ధర్మములలో అతి ప్రాముఖ్యమైనది. అంతేగాకుండా "కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవయాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది." (రోమా 12:1)

"ఆయన ద్వారా మనము దేవునికి ఎల్లప్పుడును స్తుతియాగము చేయుదము, అనగా ఆయన నామమును ఒప్పుకొనుచు, జిహ్వాఫలము అర్పించుదము. ఉపకారమును ధర్మమును చేయ మరచిపోకుడి, అట్టి యాగములు దేవునికిష్టమైనవి." (హెబ్రీ 13:15-16)

*క్రొత్తనిబంధన పరిచర్య ఎంతటి మహిమగలదో చూడండి - "ఆయనే మమ్మును క్రొత్తనిబంధనకు, అనగా అక్షరమునకు కాదు గాని ఆత్మకే పరిచారకులమవుటకు మాకు సామర్థ్యము కలిగించియున్నాడు. అక్షరము చంపును గాని ఆత్మ జీవింపజేయును. మరణకరమగు పరిచర్య, రాళ్లమీద చెక్కబడినఅక్షరములకు సంబంధించినదైనను, మహిమతో కూడినదాయెను. అందుకే మోషే ముఖము మీద ప్రకాశించుచుండిన ఆ మహిమ తగ్గి పోవునదైనను, ఇశ్రాయేలీయులు అతని ముఖము తేరిచూడలేకపోయిరి. ఇట్లుండగా ఆత్మసంబంధమైన పరిచర్య యెంత మహిమగలదై యుండును? శిక్షా విధికి కారణమైన పరిచర్యయే మహిమ కలిగినదైతే నీతికి కారణమైన పరిచర్య యెంతో అధికమైన మహిమ గలదగును. అత్యధికమైన మహిమ దీనికుండుట వలన ఇంతకు మునుపు మహిమ కలదిగా చేయబడినది యీ విషయములో మహిమలేని దాయెను. తగ్గిపోవునదే మహిమగలదై యుండిన యెడల, నిలుచునది మరి యెక్కువ మహిమగలదై యుండును గదా." (2కొరింథి 3: 6-11)*

*కాబట్టి ఈ పరిచర్య పొందినందున కరుణింపబడిన వారమై అధైర్యపడము. అయితే కుయుక్తిగా నడుచుకొనకయు, దేవుని వాక్యమును వంచనగా బోధింపకయు, సత్యమును ప్రత్యక్షపరచుట వలన ప్రతి మనుష్యుని మనస్సాక్షి యెదుట మమ్మును మేమే దేవుని సముఖమందు మెప్పించుకొనుచు, అవమానకరమైన రహస్య కార్యములను విసర్జించియున్నాము." (2కొరింథీ 4:1,2)*

*“ఇప్పుడైతే దేనిచేత నిర్బంధింపబడితిమో దానివిషయమై చనిపోయినవారమై, ధర్మశాస్త్రము నుండి విడుదల పొందితిమి గనుక మనము అక్షరానుసారమైన ప్రాచీన స్థితి గలవారము కాక ఆత్మానుసారమైన నవీన స్థితి గలవారమై సేవచేయుచున్నాము.” (రోమా 7:6) ఇకమీదట కూడా ఆలాగుననే సేవచేయుదము గాక! ఆమెన్.*

*వారి మనసులు కఠినములాయెను గనుక నేటివరకును పాతనిబంధన చదువబడునప్పుడు, అది క్రీస్తునందు కొట్టివేయబడెనని వారికి తేటపరచబడక, ఆ ముసుకే నిలిచియున్నది” (2 కొరింథి 3:14) అని పౌలు ఇశ్రాయేలీయుల గురించి మాట్లాడుచున్నాడు. ఇక మన గురించి ఏమైనా చెప్పవలెనా? మనం కూడా అదే ముసుకులో ఉన్నామా? ఆలోచించండి!*

*“కాగా మీరు నా మాట శ్రద్ధగా విని నా నిబంధన ననుసరించి నడిచిన యెడల మీరు సమస్త దేశ జనులలో నాకు స్వకీయ సంపాద్యమగుదురు. సమస్త భూమియు నాదేగదా. మీరు నాకు యాజకరూపమైన రాజ్యముగాను పరిశుద్ధమైన జనముగాను ఉందురని చెప్పుము;” (నిర్గమ 19:5,6). “ఆయన (క్రీస్తు) మనలను తన తండ్రియైన దేవునికి ఒక రాజ్యముగాను యాజకులనుగాను జేసెను.” (ప్రకటన 1:6).*

*మనమందరం (పాస్టర్లు, పెద్దలు, విశ్వాసులు అంటే క్రైస్తవులందరం) యాజకులమని, మనందరి ప్రాముఖ్యమైన యాజక ధర్మము సువార్త చెప్పడమని బైబిల్ చెబుతోంటే, కొందరే యాజకులని, మిగిలినవారందరూ యాజకులుకారని తప్పుగా బోధిస్తూ, తప్పుగా ప్రవర్తిస్తున్నాము.*

*"నా సహోదరులారా, బోధకులమైన మనము మరి కఠినమైన తీర్పు పొందుదుమని తెలిసికొని మీలో అనేకులు బోధకులు కాకుండుడి. అనేక విషయములలో మనమందరము తప్పిపోవుచున్నాము (తొట్రిల్లుచున్నాము)" (యాకోబు 3:1,2).*

*మెల్కీసెదెకు యాజక క్రమము ఆదికాండములో మొదలై ప్రకటన గ్రంథము వరకూ కనిపిస్తుంది. బైబిల్ మొత్తము ఉన్న క్రమము ఇది. లేవీ క్రమము పాత నిబంధన కు మాత్రమే పరిమితమయ్యింది. ప్రభువైన యేసు క్రీస్తు ఈ మెల్కీసెదెకు క్రమమునకు చెందినవాడు. ఆదికాండము14 అధ్యాయములో 18-20 వచనాలలో మనకు మెల్కీసెదెకు మొదటి సారి కనిపిస్తాడు. అబ్రాహామును ఆశీర్వదించాడు. ఆయన షాలేము రాజు, సర్వోన్నతుడైన దేవునికి యాజకుడు. రాజు – యాజకుడు. ఆ మాటలు మీరు గమనించండి: ఈయన సర్వోన్నతుడైన దేవునికి యాజకుడు. ఈయన యూదులకు మాత్రమే యాజకుడు కాదు. యూదులకు,అన్యులకు అందరికి దేవుడైన సర్వోన్నతుడైన దేవునికి యాజకుడు. ప్రభువైన యేసు క్రీస్తు కూడా అంతే కదా! ఆయన యూదులకు మాత్రమే ప్రధాన యాజకుడు కాదు. విశ్వాసులందరికీ – యూదులయినా, అన్యులైనా – ఆయన ప్రధాన యాజకుడే. మెల్కీసెదెకు – మెల్కి అంటే రాజు, సెదెకు అంటే నీతి – అంటే ఈయన నీతి గల రాజు. నీతి గల రాజైన యాజకుడు. లేవీ యాజక క్రమములో ఇది సాధ్యపడదు. ఎందుకంటే రాజరికము యూదా గోత్రానికి ఇవ్వబడింది. లేవీ గోత్రికులు రాజులు కాలేరు. మెల్కీసెదెకు King Priest – రాజైన యాజకుడు.*

ఆయనది Royal Priesthood – రాజరిక యాజకత్వము. 110 వ కీర్తనలో దావీదు రాజు వ్రాశాడు.భవిష్యత్తులో నా కుమారుడు వస్తాడు. ఆయన దేవుడు. ఆయన మెల్కీసెదెకు యాజక క్రమములో వస్తాడు, నిరంతరము మన ప్రధాన యాజకునిగా ఉంటాడు. దావీదు ప్రత్యక్ష గుడారము చూసాడు.లేవీయులను చూశాడు. వారి యాజక ధర్మమును చూశాడు. వారు అర్పిస్తున్న బలులు చూశాడు. వారు చేస్తున్న అర్పణలు చూశాడు. అయితే ఆ లేవీ యాజక ధర్మము మీద ఆయన గురిపెట్టుకోలేదు.ఆయన దృష్టి మెల్కీసెదెకు యాజక క్రమము మీద ఉంది. ఆయన కుమారుడైన ప్రభువైన యేసు క్రీస్తు క్రమము మీద ఉంది. ఆయన సిలువ మీద చేసే బలి మన అందరి పాపములను కడిగివేయ బోతున్నది. ఈ లేవీయులు చేసే బలులు పాపములను కడిగివేయలేవు, పాపపు శిక్ష నుండి మనలను విడిపించలేవు, దేవుని ఎదుట నిర్దోషులుగా మనలను తీర్చిదిద్దలేవు, దేవుని ఎదుట నీతిమంతులుగా మనలను తీర్చిదిద్దలేవు. అందుకనే దావీదుకు వాటిమీద నమ్మకము లేదు. 110 కీర్తనలో దావీదు ఏమంటున్నాడంటే – నా కుమారుడు మెల్కీసెదెకు క్రమములో వస్తాడు. దావీదు కుమారుడైన సొలొమోను యెరూషలేములో గొప్ప దేవాలయము కట్టాడు. ప్రపంచములోనే అత్యంత వైభవముగా దానిని నిర్మించాడు.

అయితే విచారకరముగా ఆ ఆలయము బబులోనీయుల చేత నిర్మూలించబడింది. యెరూషలేములోకి వీధులలోకి వెళ్తే ప్రజలకు దేవుని మీద విశ్వాసము, భయము, భక్తి లేనప్పుడు పెద్ద, పెద్ద ఆలయముల వలన దేవుని హృదయానికి సంతోషము ఉండదు.

ఫ్రాన్స్ దేశము ప్యారిస్ లో నోట్రే డమ్ అనే గొప్ప చర్చి ఉంది. ఈ మధ్యలో అది కాలిపోయింది. అయితే ప్యారిస్ వీధుల్లోకి వెళ్లి చూస్తే అక్కడ ఎంత మందికి దేవుని మీద విశ్వాసము, భయము, భక్తి ఉన్నాయి? యూదా దేశము, యెరూషలేము దేవుని మీద విశ్వాసము కోల్పోయినప్పుడు బబులోనీయులు వచ్చి ఆ గొప్ప దేవాలయాన్ని నిర్మూలము చేశారు. యూదులు బబులోనుకు చెరపట్టబడి వెళ్లిపోయారు. ఆ సమయములో దేవుడు యెహెజ్కేలు అనే ప్రవక్తకు ఒక దర్శనము అనుగ్రహించాడు. ఆ దర్శనములో యెహెజ్కేలు యెరూషలేములో ఒక చక్కటి దేవుని ఆలయము చూశాడు. ఈ ఆలయము ఇది మూడవ ఆలయము.

ప్రభువైన యేసు క్రీస్తు ఆయన వెయ్యేళ్ళ పాలనలో నిర్మించబోయే ఆలయము. అందులో ప్రధాన యాజకునిగా ఆయనే ఉంటాడు. యాజక ధర్మములో సాదోకు కుమారులు ఆయనకు సహకరిస్తారు అని యెహెజ్కేలు గ్రంథము 44:15 లో, 48:11 లో మనకు కనిపిస్తుంది. ఆ ఆలయాన్ని చూసి బబులోను చెరలో ఉన్న యెహెజ్కేలు కు ఎంత సంతోషము కలిగి ఉంటుంది! ఏ మానవుడూ నిర్మూలించలేని దేవుని ఆలయము ఆయన చూస్తూఉన్నాడు. బబులోను చెరలో నుండి యెరూషలేము తిరిగి వచ్చి యూదులు జెరుబ్బాబెలు నాయకత్వములో మరొక గొప్ప ఆలయము కట్టుకున్నారు.ఆ సమయములో జెకర్యా అనే ప్రవక్త వారి మధ్య జీవించాడు.

దేవుడు జెకర్యాకు ఒక ప్రవచనము అనుగ్రహించాడు. 6 అధ్యాయము 12-13 వచనాలు చూద్దాము. యెహోవా సెలవిచ్చునదేమనగా చిగురు అను ఒకడు కలడు; అతడు తన స్థలములోనుండి చిగుర్చును, అతడు యెహోవా ఆలయము కట్టును. అతడే యెహోవా ఆలయము కట్టును; అతడు ఘనత వహించుకొని సింహాసనా సీనుడై యేలును.

సింహాసనాసీనుడై అతడు యాజకత్వము చేయగా ఆ యిద్దరికి సమాధానకరమైన యోచనలు కలుగును.చిగురు అను ఒకడు కలడు. ఆయన జీవము కలిగిన రక్షకుడు. దేవుని ఆలయము నిర్మిస్తాడు. సింహాసనాసీనుడై అతడు యాజకత్వము చేయగా... ఆ మాటలు మీరు గమనించండి. ఈయన సింహాసనా సీనుడై యాజకత్వము చేస్తాడు. Royal Priesthood అక్కడ మనకు కనిపిస్తున్నది. అంటే రాజరిక యాజకత్వము. మెల్కిసెదెకు యాజక క్రమము అక్కడ జెకర్యా చూస్తూ ఉన్నాడు. జెకర్యా కు కనిపిస్తున్న ఆ ప్రధాన యాజకుడు ఎవరంటే ప్రభువైన యేసు క్రీస్తే. యెరూషలేములో సింహాసనము మీద ఆయన ఆసీనుడై ఉన్నాడు. ఆ సింహాసనము మీదకు ఆయన సరాసరి వెళ్ళలేదు. ముందు సిలువ మీదకు వెళ్ళాడు. హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 9:11-12 లో మనము చదువుతాము:

అయితే క్రీస్తు రాబోవుచున్న మేలులవిషయమై ప్రధానయాజకుడుగా వచ్చి, తానే నిత్యమైన విమోచన సంపాదించి...... మేకలయొక్కయు కోడెలయొక్కయు రక్తముతో కాక, తన స్వరక్తముతో ఒక్కసారే పరిశుద్ధస్థలములో ప్రవేశించెను.

యేసు క్రీస్తు అనే మన ప్రధాన యాజకుడు... మేకల రక్తముతో కాదు... గొఱ్ఱెల రక్తముతో కాదు.... కోడెల రక్తముతో కాదు... తన స్వరక్తముతో మన పాపములనుండి మనలను విమోచించాడు. అందువలన ఈ రోజు మనము రాజులైన యాజక సమూహములో చేరాము.1 పేతురు 2:9 లోఆ సత్యము మనకు కనిపిస్తుంది.ప్రభువైన యేసుక్రీస్తు రక్తముతో కడుగబడిన వారంతా రాజులైన యాజకసమూహములో చేర్చబడ్డారు. మెల్కీసెదెకు యాజక క్రమము అక్కడ మనకు కనిపిస్తున్నది. ఈ రోజు మనమంతా రాజులైన యాజక సమూహములో ఉన్నాము. ప్రతి విశ్వాసీ యాజకుడే. యాజకుడు ప్రజలముందు దేవుని ప్రతినిధి. దేవుని ముందు ప్రజలకు ప్రతినిధి. మనము ప్రజల ముందు దేవుని తరుపున మాట్లాడుతాము. దేవుని ముందు ప్రజల కోసము ప్రార్ధన చేస్తాము, విజ్ఞాపన చేస్తాము.

ప్రభువైన యేసు క్రీస్తు మన ప్రధాన యాజకుడయితే, మనము ఆయన యాజకులము. ఇప్పుడు మన ప్రధాన యాజకుడు ఎక్కడ ఉన్నాడు? హెబ్రీ 9:24. అందువలన నిజమైన పరిశుద్ధస్థలమును పోలి హస్తకృతమైన పరిశుద్ధస్థలములలో క్రీస్తు ప్రవేశింపలేదు గాని, యిప్పుడు మనకొరకు దేవుని సముఖమందు కనబడుటకు పరలొకమందే ప్రవేశించెను.

లేవీ క్రమములో ప్రధాన యాజకుడు ప్రత్యక్ష గుడారములో లేక దేవుని ఆలయములో పరిశుద్ధ స్థలములోకి వెళ్ళాడు. అయితే అవి హస్తకృతాలు. the holy places made with hands, which are copies of the true అంటే పరలోకములో ఉన్న నిజమైన దేవుని సన్నిధిని చూసి మనుష్యులు నిర్మించినవి.

పరలోకములో ఉన్న దేవుని ఆలయము చూసి భూమి మీద ఒక ఆలయము నిర్మించారు. పరలోకములో ఉన్న నిబంధన మందసము చూసి భూమి మీద నిబంధన మందసము నిర్మించారు. అయితే అవి కాపీలు మాత్రమే. ఒరిజినల్స్ కాదు. మన ప్రధాన యాజకుడు ఒరిజినల్స్ దగ్గరకు వెళ్ళాడు. ఆ విధముగా ఈ మెల్కీసెదెకు యాజక క్రమము లేవీ యాజక క్రమము కంటే శ్రేష్ఠమైనది. లేవీ యాజకులు మనుష్యుల తరుపున పరలోకము వెళ్ళలేరు. ఈ చార్ట్ చూడండి. లేవీ యాజక క్రమము తాత్కాలికమైనది. ప్రధాన యాజకుడు, యాజకులు ప్రజల తరుపున ప్రత్యక్ష గుడారములో సేవ చేశారు. ఆ ప్రత్యక్ష గుడారము తాత్కాలికమైనదే. కనాను దేశములోకి వెళ్లిన తరువాత వారు దేవుని మందిరము కట్టుకున్నారు. సొలొమోను కట్టిన మొదటి ఆలయమును బబులోనీయులు కూల్చివేశారు. 70 సంవత్సరాలు యూదులకు ప్రధాన యాజకుడు కనిపించలేదు.

బబులోను నుండి తిరిగివచ్చి జెరుబ్బాబెలు నేతృత్వములో రెండవ ఆలయము కట్టుకున్నారు. ప్రధాన యాజకుడు, యాజకులు తిరిగి యూదుల తరుపున మరలా దేవుని ఎదుట సేవలు చేశారు. ఈ రెండవ మందిరాన్ని రోమన్ ప్రభుత్వము క్రీస్తు శకం 70 సంవత్సరములో కూల్చి వేసింది. రెండు వేల సంవత్సరాలుగా లేవీ యాజక క్రమము లేదు, కనుమరుగయ్యింది. లేవీ క్రమములో దేవుని ఆలయము లేదు, బలులు లేవు, అర్పణలు లేవు, మందసము లేదు, ప్రధాన యాజకుడు లేడు. మెల్కీసెదెకు క్రమము శ్రేష్ఠమైనది. శాశ్వతమైనది. బబులోనీయులు, రోమీయులు ఎవరూ దీనిని ఆపలేరు.

ఈ దేవుని ఆలయమును ఎవరూ కూల్చలేరు ఎందుకంటే ఇది ప్రభువైన యేసు క్రీస్తు నిర్మిస్తున్న ఆత్మ సంబంధమైన దేవుని మందిరము. దీనిని ఎవరూ తాకలేరు. క్రీస్తు అనే ఈ ప్రధాన యాజకుడు గొఱ్ఱెల రక్తమును చిందించలేదు, మేకల రక్తమును చిందించలేదు, తన స్వరక్తాన్ని చిందించాడు. శాశ్వతముగా మన పాపములనుండి మనకు విముక్తి కలిగించాడు.

మన రక్షణ ప్రధాన యాజకుని మీద ఆధారపడి ఉంది. ప్రధాన యాజకుడు లేకుండా మనము పాప క్షమాపణ పొందలేము. ఎందుకంటే రక్త ప్రోక్షణ తీసుకొని ప్రధాన యాజకుడు అతి పరిశుద్ధ స్థలములోకి వెళ్లి దేవుని చేత అంగీకరించబడాలి. అప్పుడే మనకు రక్షణ, పాప క్షమాపణ. రక్షణలో మూడు భాగాలు ఉన్నాయి.

Justification అంటే క్షమించబడుట

Sanctification అంటే పరిశుద్ధపరచబడుట

Glorification అంటే మహిమపరచబడుట. వర్త మాన భూత భవిష్యత్తు కార్యాలు ఈ మూడింటిలో మనకు కనిపిస్తున్నాయి.గతములో నేను క్షమించబడ్డాను. ప్రభువైన యేసు క్రీస్తు సిలువ దగ్గర నా పాపములు క్షమించబడ్డాయి. నేను నీతి మంతునిగా తీర్చబడ్డాను. అది justification. ప్రస్తుతము sanctification.అంటే పరిశుద్ధపరచ బడుతున్నాము. దేవుని వాక్యము వలన మనము ఇప్పుడు పాపము నుండి పరిశుద్ధ పరచబడుతున్నాము. భవిష్యత్తులో జరగబోయేది Glorification. మనము మహిమపరచబడుతాము.

*రక్షణలో ఉన్న ఈ మూడు భాగాలు మనము అర్ధము చేసుకోవాలి. మూడు భాగాల్లో పాపముతో మన సంభందం మూడు రకాలుగా కనిపిస్తున్నది. మొదటిగా గతములో పాపము యొక్క శిక్ష నుండి నాకు విడుదల కలిగింది, Salvation from the penalty of sin వర్తమానంలో పాపము యొక్క శక్తి నుండి రక్షణ. Salvation from the power of sin భవిష్యత్తులో పాపము యొక్క ఉనికి నుండి మనకు రక్షణ. Salvation from the presence of sin పాపము యొక్క ఉనికి నుండి మనము వేరుచేయబడి మనము పరలోకములో ప్రవేశిస్తాము. మన ప్రధాన యాజకుడు ఈ మూడు చోట్ల మనకు రక్షణ అనుగ్రహించాడు. గతములో పాపము యొక్క శిక్ష నుండి మనకు విడుదల అనుగ్రహించాడు. ప్రస్తుతము పాపము యొక్క శక్తి నుండి మనకు రక్షణ ఇస్తున్నాడు. పరలోకములో దేవుని సముఖములో మన పక్షమున విజ్ఞాపణ చేస్తున్నాడు. భవిష్యత్తులో పాపము యొక్క ఉనికి నుండి మనలను రక్షిస్తాడు. మన ప్రధాన యాజకుడు ఈ మూడు భాగాల్లో మనకు సహాయము చేస్తున్నాడు.*

*Justification: పాపము యొక్క శిక్ష నుండి మనలను రక్షించాడు*

*Sanctification: పాపము యొక్క శక్తి నుండి మనలను ఇప్పుడు రక్షిస్తున్నాడు.*

*Glorification: పాపము యొక్క ఉనికి నుండి భవిష్యత్తులో మనలను రక్షిస్తాడు. ఈ విధముగా మనలను రక్షించే శక్తి లేవీ క్రమములో ఉన్న యాజకులకు లేదు. మెల్కీసెదెకు క్రమములో వచ్చిన ప్రభువైన యేసు క్రీస్తు మాత్రమే ఉంది.*

-లేవీ క్రమములో యాజకులు మానవులు, మెల్కీసెదెకు క్రమములో యాజకుడు దేవుని కుమారుడు -లేవీ క్రమము తాత్కాలికమైనది , మెల్కీసెదెకు క్రమము శాశ్వతమైనది.

-లేవీ క్రమములో రాజరికము లేదు, మెల్కీసెదెకు క్రమములో ఒక రాజైన ప్రధాన యాజకుడు మనకు కనిపిస్తున్నాడు.

-లేవీ క్రమము పాత నిబంధన, మెల్కీసెదెకు క్రమము క్రొత్త నిబంధన

-లేవీ క్రమములో యాజకులు ప్రతి రోజూ బలులు అర్పిస్తూనే ఉన్నారు; మెల్కీసెదెకు క్రమములో మన ప్రధాన యాజకుడు ఒక్క సిలువ బలితో అర్పణ ముగించాడు.

-లేవీ క్రమము పాపములు తీసివేయలేకపోయింది, మెల్కీసెదెకు క్రమములో మన పాపములు కడిగివేయబడ్డాయి.

-లేవీ క్రమము మనుష్యులను రక్షించలేదు; మెల్కీసెదెకు క్రమము మనకు రక్షణ అనుగ్రహించింది

-లేవీ క్రమము భూలోకానికే పరిమితమయ్యింది, మెల్కీసెదెకు క్రమము పరలోకానికి విస్తరించింది. ఈ రోజున మన ప్రధాన యాజకుడు పరలోకములో ఉన్నాడు.

హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 7 అధ్యాయములో ఒక మాట చూద్దాము. ఈయన నిరంతరము ఉన్నవాడు గనుక మార్పులేని యాజకత్వము కలిగిన వాడాయెను.

ఈ యేసు క్రీస్తు ఎలాంటి ప్రధాన యాజకుడు? ఈయన నిరంతరము ఉన్నవాడు మార్పులేని యాజకత్వము కలిగిన వాడు. మన పక్షమున విజ్ఞాపణ చేస్తున్నవాడు పవిత్రుడును, నిర్దోషియు, నిష్కల్మషుడును, పాపులలో చేరక ప్రత్యేకముగా ఉన్నవాడును. ఆకాశ మండలముకంటె మిక్కిలి హెచ్చయినవాడు...అంత గొప్ప ప్రధాన యాజకుని మనము కలిగిఉన్నాము. అంత కన్నా గొప్ప ఆశీర్వాదము మరొకటి ఉండదు.

**దూరాన్ని, దాస్యాన్ని తొలగిస్తూ చిరిగిన తెర :**

కల్వరిలో యేసు మరణసమయంలో యెరూషలేములోని మహా దేవాలయపు తెర మధ్యలో పైనుండి కిందికి చిరగడం ఒక గొప్ప అద్భుతం. అసలు ఆనాటి ఆ యూదు దేవాలయ నిర్వహణ, నిర్మాణమే 'ప్రజలను దేవునికి దూరంగా పెట్టడం' అనే సంప్రదాయంతో సాగింది. దేవాలయ ప్రాంగణంలో మహిళల కోసం, యూదులు కాని అన్యుల కోసం అంటూ మంటపాలను విడి విడిగా కట్టి ఉంచారు. యూదుస్త్రీలకు, యూదులు కాని అన్యులకు దేవాలయ ప్రవేశం లేదు.

వారు ఆవరణంలోని మంటపాల దాకా మాత్రమే వెళ్ళాలి. ఇక యూదు పురుషుల కోసమైతే మరో విశాలమైన మంటపాన్ని కట్టారు. వాళ్లకు కూడా అక్కడిదాకానే ప్రవేశార్హత. ఆవరణం మధ్యలో బలి అర్పణల కోసం ఒక బలిపీఠాన్ని నిర్మించారు. బలి పీఠాన్ని యూదులు కూడా తాకడానికి లేదు. కేవలం యాజకులు మాత్రమే బలిపీఠం దాకా వెళ్తారు, వాళ్ళే బలులర్పిస్తారు. ఆవరణలో నుండి దేవాలయం లోనికి వెళ్ళడానికి చాలా మెట్లుంటాయి.

అంటే దేవాలయం చాలా ఎత్తులో ఉంటుందన్నమాట. ఇక దేవాలయం మొత్తం పవిత్ర స్థలం, అతి పవిత్ర స్థలం అని రెండు భాగాలుగా నిర్మించబడింది. పవిత్ర స్థలం లోనికి ఆయా పూజా విధుల నిర్వహణ కోసం, అందుకు ప్రత్యేకించబడి, ప్రతిష్ట చేయబడిన యాజకులు మాత్రమే అది కూడా నిర్ణీత విధానంలో ప్రవేశించాలి. పవిత్ర స్థలంలోకి యాజకులు కూడా పూజా కార్యక్రమాలకోసమే వెళ్ళాలి తప్ప, ఆషామాషీగా ఎప్పుడంటే అప్పుడు వెళ్లేందుకు దేవుని అనుమతి లేదు. ఇక దేవుని నివాస స్థలంగా పరిగణించబడే అతి పరిశుద్ధ స్థలంలోకి యాజకులు కూడా ప్రవేశించరాదు. ప్రధాన యాజకుడొక్కడే అది కూడా ఏడాదికొక్కసారి మాత్రమే ప్రజలందరి ప్రాయశ్చిత్తం కోసం 'ప్రాయశ్చిత్త దినం' నాడు ప్రత్యేక దుస్తులు ధరించి అతి పవిత్ర స్థలంలోకి ప్రవేశించి పూజలు నిర్వహిస్తాడు. లేవీకాండం 16వ అధ్యాయంలో ఆ వివరాలుంటాయి. యూదులకు అత్యంత ప్రాముఖ్యమైన ఆరాధనా ప్రక్రియను ప్రధాన యాజకుడు అతిపవిత్ర స్థలంలో, పాప పరిహారార్థ బలి వస్తువును చేత పట్టుకొని వెళ్లి అక్కడున్న కరుణాపీఠాన్ని ఆశ్రయించాలి. ఎన్ని లక్షల మంది యూదులున్నా వాళ్ళెవరూ ఆ స్థలంలోకి ఎవరూ కనీసం తొంగి చూడకూడదు. అందుకే యాజకులను, భక్తులను దూరంగా ఉంచడానికి పవిత్ర స్థలానికి, అతి పరిశుద్ధ స్థలానికి మధ్య పొడవాటి తెర వేలాడుతూ ఉంటుంది. అక్కడి దేవాలయ నిర్మాణం, వాతావరణమంతా ఇలా భయం భయంగా 'ఇక్కడ దేవుడున్నాడు. ఆయన అత్యంత పరిశుద్ధుడు, మీరు అత్యంత పాపులు. అందువల్ల మీరంతా దేవునికి దూరంగా ఉండండి' అని ఖండితంగా హెచ్చరిస్తున్నట్టుగా ఉంటుంది.

దేవాలయ యాజమాన్యం, వ్యవహారాలన్నీ ధర్మశాస్త్ర నిబంధనల మేరకు జరగాలి. ధర్మశాస్త్ర ఉల్లంఘన జరిగితే మరణశిక్షతో సహా తీవ్రమైన శిక్షలుంటాయి. ధర్మశాస్త్రపు దాస్యం నుండి, దాని శిక్షావిధి నుండి యేసుప్రభువు సిలువయాగం ద్వారా యేసుప్రభువులో యూదులకే కాదు మానవాళి యావత్తుకూ దేవుడు స్వేచ్ఛను ప్రకటించాడు (రోమా 8:1) అందుకు సూచనగా, శుభారంభంగా దేవుడే దేవాలయపు అడ్డు తెరను చించేశాడు. యాజకులు, యాజకేతరులు, స్త్రీలు, పురుషులు, పాపులు, నీతిమంతులు, భక్తులు, ధర్మకర్తలనే విభేదాలు లేని ఒక ఆత్మీయ సమసమాజావిర్భావం దేవుని హృదయాభిలాష మేరకు కల్వరిలో యేసు ఆత్మత్యాగం ద్వారా జరగడమే గుడ్ ఫ్రైడే నాటి ప్రత్యేకత. ఒక విధంగా తండ్రియైన దేవుడే తన రక్షణ ప్రణాళికలో భాగంగా తన అద్వితీయ కుమారుడైన యేసులో మానవాళికంతటికీ 'పాపాల నుండి విడుదలను ప్రకటించి పరలోక ద్వారాలను పూర్తిగా తెరిచాడు. అలా దేవుని కృపా యుగం ఆరంభమయింది. దేవుడంటే అక్కడెక్కడో ఎవరికీ అందకుండా, ఎవరికీ కనిపించకుండా, సామాన్యులకు అందుబాటులో లేకుండా దూరంగా ఉండేవాడన్న ధర్మశాస్త్ర యుగపు చీకటి రోజులకు దేవుడే తెర వేస్తూ ఆయన మానవాళికంతటికీ అందుబాటులోకి వచ్చిన పరలోకపు తండ్రి అయ్యాడు. దేవునితో మనిషి అనుభవించిన యుగయుగాల ఎడబాటుకు, అనాథత్వానికి దేవుడే ఇలా ఒక పరిష్కారాన్నిచ్చాడు. దేవాలయపు అడ్డు తెర చిరగడంతో విశ్వాసుల ఆత్మీయ స్వేచ్ఛకు అంకురార్పణ జరిగి క్షమాయుగం. కృపాశకం ఆరంభమైంది.

## 1. బైబిల్ నందున్న యాజకులు - రిఫరెన్స్ లతో.

| | | | |
|---|---|---|---|
| 1 | అహరోను. 1దినవృ 24:1 | 11 | షెయెరీము. 1దినవృ 24:8 |
| 2 | నాదాబు. 1దినవృ 24:1 | 12 | మల్కియా. 1దినవృ 24:9 |
| 3 | అబీహు. 1దినవృ 24:1 | 13 | మియామీను. 1దినవృ 24:8 |
| 4 | ఎలియాజరు. 1దినవృ 24:1 | 14 | హక్కోజు. 1దినవృ 24:10 |
| 5 | ఈతామారు. 1దినవృ 24:1 | 15 | అబీయా. 1దినవృ 24:11 |
| 6 | సాదోకు. 1దినవృ 24:2 | 16 | యేషూవ. 1దినవృ 24:11 |
| 7 | అహీమెలెకు. 1దినవృ 24:3 | 17 | షెకన్యా. 1దినవృ 24:11 |
| 8 | యెహోయారీబు. 1దిన 24:7 | 18 | ఎల్యాషీబు. 1దినవృ 24:12 |
| 9 | యెదాయా. 1దినవృ 24:7 | 19 | యాకీము. 1దినవృ 24:12 |
| 10 | హారీము. 1దినవృ 24:8 | 20 | హుప్పాకు. 1దినవృ 24:13 |

| | | | |
|---|---|---|---|
| *21* | *యెషెబాబు. 1దినవృ 24:13* | *31* | *మయజ్యా. 1దినవృ 24:18* |
| *22* | *బిల్గా. 1దినవృ 24:14* | *32* | *షూబాయేలు. 1దినవృ 24:20* |
| *23* | *ఇమ్మేరు. 1దినవృ 24:14* | *33* | *ఏలి. 1సమూయేలు 1:3, 2:12* |
| *24* | *హెజీరు. 1దినవృ 24:15* | *34* | *హొఫ్ని. 1సమూయేలు 1:3* |
| *25* | *హొప్పీనేసు. 1దినవృ 24:15* | *35* | *పినెహాసు. 1సమూయేలు 1:3* |
| *26* | *పెతాహయ. 1దినవృ 24:16* | *36* | *సాదోకు. 2సమూయేలు 8:17* |
| *27* | *యెహెజ్కేలు. 1దినవృ 24:16* | *37* | *అభ్యతారు. 2సమూయేలు 8:17* |
| *28* | *యాకీను. 1దినవృ 24:17* | *38* | *అహీమెలెకు. 2సమూయేలు 15:35* |
| *29* | *గాములు. 1దినవృ 24:17* | *39* | *ఎల్యాకీము. నెహెమ్యా 12:41* |
| *30* | *దెలాయ్యా. 1దినవృ 24:18* | *40* | *మయశేయా. నెహెమ్యా 12:41* |

| | | | |
|---|---|---|---|
| *41* | *హనన్యా. నెహెమ్యా 12:41* | *45* | *సమూయేలు. 1సమూయేలు 2:35* |
| *42* | *యెహోషువ. జెకర్యా 3:1* | *46* | *మెల్కీసెదెకు. ఆది 14:18* |
| *43* | *జెకర్యా. లూకా 1:8* | ***47*** | ***యేసుక్రీస్తు. హెబ్రీ 3:1*** |
| *44* | *యిత్రో. నిర్గమ 3:1, 2:16* | | |

*ప్రభువైన యేసుక్రీస్తు సమస్తమును సృజించినవాడగుటచే మోషే కన్నను శ్రేష్టుడు. అహరోను యొక్క యాజకత్వము కన్నను యేసుక్రీస్తు యొక్క యాజకత్వము శ్రేష్ఠమైనది. ఎందుకనగా యేసుక్రీస్తు నిత్యమైన ఒకే బలిని చెల్లించెను.*

## 2. యాజకుల జీవిత వివరణను బైబిల్ నందు ప్రస్తావించుటలో దేవుని ఉద్దేశ్యం.

***ప్రభువైన యేసుక్రీస్తు రక్తంలో కడుగబడిన క్రొత్త నిబంధన విశ్వాసులమైన మనము మనుషులందరికీ ప్రయోజనం చేకూర్చే రాజులైన యాజక సమూహముగా ఏర్పాటు చేయబడిన వారము. అందువలన పాతనిబంధనలోని యాజకత్వము గూర్చి మరియు యాజకులను గూర్చి అవగాహన కలిగి ఉండాలి. పాత నిబంధన యాజకత్వములో నుండి ఆత్మ సంబంధమైన సత్యములను గ్రహించాలి.***

*'మీరు ఏర్పర్చబడిన వంశమును, రాజులైన యాజకసమూహమును, పరిశుద్ధజనమును, దేవుని సొత్తయిన ప్రజలునై యున్నారు.'—1 పేతు. 2:9.*

*రాజులైన యాజక సమూహం గురించి యెహోవా దేవుడు మొదటిసారిగా ఎప్పుడు వాగ్దానం చేశాడు?. కొత్త నిబంధనలో భాగమైన వాళ్లు రాజులైన యాజక సమూహంగా ఎలా తయారౌతారు? రాజులైన యాజక సమూహంలోని వాళ్లు మానవులందరికీ ఎలాంటి ప్రయోజనాలు చేకూరుస్తారు? 1. "ప్రభువు రాత్రి భోజనము" అనేదాన్ని 'జ్ఞాపకార్థ ఆచరణ' అని కూడా ఎందుకు పిలుస్తారు? దాన్ని ఎందుకు ఆచరిస్తారు? యేసుక్రీస్తు, ఆయన 12 మంది అపొస్తలులు సా.శ. 33, నీసాను 14 సాయంకాలం యూదుల పస్కా పండుగను చివరిసారిగా ఆచరించారు.*

నమ్మకద్రోహియైన ఇస్కరియోతు యూదాను పంపించిన తర్వాత యేసు ఒక క్రొత్త ఆచరణను ప్రవేశపెట్టాడు. దానికి ఆ తర్వాత “ప్రభువు రాత్రి భోజనము” అనే పేరు వచ్చింది. (1 కొరిం. 11:20) “నన్ను జ్ఞాపకము చేసికొనుటకై దీనిని చేయుడి” అని యేసు రెండుసార్లు చెప్పాడు. దానికి ‘జ్ఞాపకార్థ ఆచరణ’ అనే పేరు కూడా ఉంది, అది క్రీస్తు మరణాన్ని జ్ఞాపకం చేసుకోవడానికి జరిపే ఆచరణ. (1 కొరిం. 11:24, 25) ప్రపంచవ్యాప్తంగా ఉన్న యెహోవాసాక్షులు యేసు ఇచ్చిన ఆ ఆజ్ఞకు లోబడి ప్రతీ సంవత్సరం దాన్ని ఆచరిస్తారు. బైబిలు క్యాలెండరులోని నీసాను 14, ఈ సంవత్సరంలో ఏప్రిల్ 5, గురువారం సూర్యాస్తమయం తర్వాత మొదలౌతుంది. 2. యేసు తాను ఉపయోగించిన చిహ్నాల గురించి ఏమి చెప్పాడు? ఆ సాయంకాలం యేసు చేసిన దాని గురించి, ఆయన చెప్పిన దాని గురించి లూకా ఇలా రాశాడు, ‘పిమ్మట ఆయన యొక రొట్టె పట్టుకొని కృతజ్ఞతాస్తుతులు చెల్లించి దాని విరిచి, వారికిచ్చి—ఇది మీ కొరకు ఇయ్యబడుచున్న నా శరీరము; నన్ను జ్ఞాపకము చేసికొనుటకు దీనిని చేయుడని చెప్పెను. ఆ ప్రకారమే భోజనమైన తరువాత ఆయన గిన్నె పట్టుకొని—ఈ గిన్నె మీకొరకు చిందింపబడుచున్న నా రక్తము వలననైన క్రొత్త నిబంధన అని చెప్పెను.’ (లూకా 22:19, 20) అపొస్తలులు ఆ మాటల్ని ఎలా అర్థం చేసుకొనివుంటారు? 3. చిహ్నాల గురించి యేసు చెప్పిన మాటలను అపొస్తలులు ఎలా అర్థం చేసుకోగలిగారు? అపొస్తలులు కూడా యూదులే కాబట్టి వాళ్లకు యెరూషలేము దేవాలయంలో యాజకులు అర్పించిన జంతు బలుల గురించి బాగా తెలుసు.

యెహోవా అనుగ్రహం పొందడానికి అలాంటి బలులు అర్పించేవాళ్లు. వాటిలో చాలావరకు పాపక్షమాపణ పొందడానికి అర్పించేవాళ్లు. (లేవీ. 1:4; 22:17-29) 'వాళ్ల కోసం తన శరీరం ఇవ్వబడుతుందనీ తన రక్తం చిందించబడుతుందనీ' యేసు అన్నప్పుడు ఆయన తన పరిపూర్ణ ప్రాణాన్ని బలిగా అర్పిస్తాడని అపొస్తలులు అర్థం చేసుకోగలిగారు. యేసు బలి జంతు బలుల కన్నా ఎంతో విలువైనది. 4. "ఈ గిన్నె మీకొరకు చిందింపబడుచున్న నా రక్తము వలననైన క్రొత్త నిబంధన" అని యేసు ఏ ఉద్దేశంతో అన్నాడు? "ఈ గిన్నె మీకొరకు చిందింపబడుచున్న నా రక్తము వలననైన క్రొత్త నిబంధన" అని యేసు చెప్పిన మాటల విషయమేమిటి? యిర్మీయా 31:31-33లో కొత్త నిబంధన గురించి చెప్పబడిన ప్రవచనం అపొస్తలులకు తెలుసు. (చదవండి.) మోషే ద్వారా యెహోవా ఇశ్రాయేలీయులతో చేసిన ధర్మశాస్త్ర నిబంధన స్థానంలో యేసు ఆ కొత్త నిబంధనను ప్రవేశపెడుతున్నాడనే విషయం ఆ సమయంలో ఆయన చెప్పిన మాటలను బట్టి అర్థమౌతుంది. ఆ రెండు నిబంధనలకు ఏమైనా సంబంధం ఉందా? 5. ధర్మశాస్త్ర నిబంధన ఇశ్రాయేలీయులకు ఎలాంటి చక్కని అవకాశాలను వాగ్దానం చేసింది? ఆ రెండు నిబంధనల ఉద్దేశాలకు చాలా దగ్గరి సంబంధం ఉంది. ధర్మశాస్త్ర నిబంధనను ఇస్తున్నప్పుడు యెహోవా ఇశ్రాయేలు జనాంగంతో ఇలా అన్నాడు, "మీరు నా మాట శ్రద్ధగా విని నా నిబంధన ననుసరించి నడిచినయెడల మీరు సమస్తదేశ జనులలో నాకు స్వకీయ సంపాద్యమగుదురు. సమస్తభూమియు నాదేగదా. మీరు నాకు యాజక రూపమైన రాజ్యముగాను పరిశుద్ధమైన జనముగాను ఉందురు." (నిర్గ. 19:5, 6) ఇశ్రాయేలీయులు ఆ మాటలను ఎలా అర్థం చేసుకున్నారు?

*రాజులైన యాజక సమూహం గురించిన వాగ్దానం. 6. ఏ వాగ్దానాన్ని నెరవేర్చడంలో భాగంగా యెహోవా దేవుడు ధర్మశాస్త్ర నిబంధనను ఇచ్చాడు? ఇశ్రాయేలీయులు "నిబంధన" అనే మాటను అర్థం చేసుకొని ఉంటారు, ఎందుకంటే వాళ్ల పూర్వీకులైన నోవహుతో, అబ్రాహాముతో దేవుడు అంతకుముందు కొన్ని నిబంధనలు చేశాడు. (ఆది. 6:18; 9:8-17; 15:18; 17:1-9) అబ్రాహాముతో చేసిన నిబంధనలో భాగంగా యెహోవా ఆయనకిలా వాగ్దానం చేశాడు, 'భూలోకములోని జనములన్నీ నీ సంతానమువలన ఆశీర్వాదాలను సంపాదించుకుంటాయి.' (ఆది. 22:18, NW) ఈ వాగ్దానాన్ని నెరవేర్చడంలో భాగంగా యెహోవా ధర్మశాస్త్ర నిబంధనను ఇచ్చాడు. దాని ఆధారంగానే ఇశ్రాయేలీయులు 'సమస్త దేశ జనుల్లో యెహోవాకు స్వకీయ సంపాద్యము' అయ్యుండేవాళ్లు. యెహోవాకు 'యాజక రూపమైన రాజ్యముగా' అయ్యేందుకే వాళ్లకు ఆ అవకాశం ఇవ్వబడింది. 7. 'యాజక రూపమైన రాజ్యముగా' తయారయ్యే వాళ్లకు యెహోవా ఏ అవకాశాన్ని ఇచ్చాడు? రాజుల గురించి, యాజకుల గురించి ఇశ్రాయేలీయులకు బాగా తెలుసు. అయితే, పూర్వకాలానికి చెందిన మెల్కీసెదెకు మాత్రమే యెహోవా ఆమోదంతో రాజుగా, యాజకునిగా సేవచేశాడు. (ఆది. 14:18) 'యాజక రూపమైన రాజ్యముగా' తయారయ్యే అవకాశాన్ని యెహోవా ఇశ్రాయేలీయులకు ఇచ్చాడు. ఆ తర్వాతి కాలంలో రాయబడిన ప్రేరేపిత లేఖనాలు చూపిస్తున్నట్లుగా, రాజులైన యాజక సమూహంగా ఏర్పడే అవకాశాన్ని, అంటే ఒకవైపు రాజులుగా సేవచేస్తూనే మరోవైపు యాజకులుగా కూడా సేవచేసే అవకాశాన్ని యెహోవా వాళ్లకు ఇచ్చాడు.—1 పేతు. 2:9.*

8. దేవుడు నియమించిన యాజకులు ఏయే పనులు చేస్తారు? సాధారణంగా రాజులు పరిపాలిస్తారు. మరి యాజకులు ఏమి చేస్తారు? హెబ్రీయులు 5:1 ఇలా వివరిస్తోంది, "ప్రతి ప్రధానయాజకుడును మనుష్యులలోనుండి యేర్పరచబడినవాడై, పాపములకొరకు అర్పణలను బలులను అర్పించుటకు దేవుని విషయమైన కార్యములు జరిగించుటకై మనుష్యుల నిమిత్తము నియమింపబడును." కాబట్టి, యెహోవా నియమించిన యాజకులు ఆయన ఎదుట ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తారు. అంతేకాక, పాపులైన ప్రజల తరఫున బలులు అర్పించడం ద్వారా వాళ్ల కోసం యెహోవాను క్షమాపణ కోరతారు. అయితే, యాజకులు మరో పని కూడా చేస్తారు. ప్రజలకు యెహోవా నియమాలను బోధించడం ద్వారా వాళ్ల ఎదుట యెహోవాకు ప్రాతినిధ్యం వహిస్తారు. (లేవీ. 10:8-11; మలా. 2:7) ఆ విధంగా, ప్రజలు దేవునితో సమాధానపడేందుకు యాజకులు తోడ్పడతారు. 9. (ఎ) ఇశ్రాయేలీయులు ఏమి చేస్తే 'యాజక రూపమైన రాజ్యముగా' ఉండగలిగేవాళ్లు? (బి) యెహోవా ఎందుకు ఇశ్రాయేలీయుల మధ్యే యాజక సమూహాన్ని ఏర్పాటు చేశాడు? (సి) ఇశ్రాయేలీయులు ధర్మశాస్త్ర నిబంధన ప్రకారం 'యాజక రూపమైన రాజ్యముగా' ఎందుకు ఏర్పడలేకపోయారు? అలా ధర్మశాస్త్రం, 'సమస్త దేశ జనులకు' ప్రయోజనం చేకూర్చే రాజులైన యాజక సమూహంగా ఏర్పడే అవకాశాన్ని ఇశ్రాయేలీయులకు ఇచ్చింది. అయితే, 'వాళ్లు యెహోవా మాట శ్రద్ధగా విని, ఆయన నిబంధనను అనుసరించి నడిస్తేనే' ఆ చక్కని అవకాశాన్ని పొందగలిగేవాళ్లు. మరి ఇశ్రాయేలీయులు, 'యెహోవా మాటకు' లోబడగలిగారా? కొంతమేరకు లోబడగలిగారు.

*కానీ పరిపూర్ణంగా లోబడలేకపోయారు. (రోమా. 3:19, 20) అందుకే, యెహోవా ఇశ్రాయేలీయుల మధ్యే యాజక సమూహాన్ని ఏర్పాటు చేశాడు. వాళ్లు రాజులుగా పరిపాలించేవాళ్లు కాదుగానీ ఇశ్రాయేలీయుల పాపాల కోసం జంతు బలులు అర్పించేవాళ్లు. (లేవీ. 4:1–6:7) అంతేకాక, తమ సొంత పాపాల కోసం కూడా యాజకులు బలులు అర్పించేవాళ్లు. (హెబ్రీ. 5:1-3; 8:3) యెహోవా అలాంటి బలులను అంగీకరించేవాడు కానీ ఆ బలులు ప్రజల పాపాలను పూర్తిగా తీసివేయలేకపోయేవి. ధర్మశాస్త్ర నిబంధన ప్రకారం ఏర్పడిన యాజకసమూహం యథార్థపరులైన ఇశ్రాయేలీయులు దేవునితో సమాధానపడేందుకు పూర్తిగా తోడ్పడలేకపోయింది. అపొస్తలుడైన పౌలు ఇలా చెప్పాడు, "ఎడ్లయొక్కయు మేకలయొక్కయు రక్తము పాపములను తీసివేయుట అసాధ్యము." (హెబ్రీ. 10:1-4) ధర్మశాస్త్రాన్ని మీరినందువల్ల ఇశ్రాయేలీయులు శపించబడ్డారు. (గల. 3:10) అలాంటి స్థితిలో వాళ్లు సమస్త జనుల కోసం రాజులైన యాజక సమూహంగా పనిచేయలేకపోయారు. 10. ధర్మశాస్త్రం దేనిలా పనిచేసింది? అలాగని ఇశ్రాయేలీయులు యెహోవా వాగ్దానం చేసినట్లుగా 'యాజక రూపమైన రాజ్యముగా' అసలేమాత్రం ఏర్పడలేకపోయారని కాదు. వాళ్లు యెహోవాకు లోబడడానికి నిజాయితీగా కృషి చేసివుంటే వాళ్లకు ఆ అవకాశం ఉండేది. కానీ ధర్మశాస్త్ర నిబంధన కింద ఉండగా అది సాధ్యం కాలేదు. ఎందుకు? (గలతీయులు 3:19-25 చదవండి.)*

*ధర్మశాస్త్రాన్ని పాటించడానికి నమ్మకంగా ప్రయత్నించినవాళ్లు అబద్ధ ఆరాధనకు దూరంగా ఉండగలిగారు.*

అంతేకాక, తాము పాపులమని, ప్రధాన యాజకుడు అర్పించే బలి కన్నా గొప్ప బలి ఒకటి అవసరమని తెలుసుకోగలిగారు. ధర్మశాస్త్రం క్రీస్తు దగ్గరికి నడిపించే బాలశిక్షకుడిగా పనిచేసింది. 'క్రీస్తు' లేక 'మెస్సీయ' అనే పదాలకు "అభిషిక్తుడు" అని అర్థం. అయితే, ఆ తర్వాత మెస్సీయ వచ్చి, యిర్మీయా ప్రవచించిన కొత్త నిబంధనను ప్రవేశపెట్టాడు. క్రీస్తును అంగీకరించినవాళ్లు ఆ కొత్త నిబంధనలో భాగమై నిజంగా 'యాజక రూపమైన రాజ్యముగా' ఏర్పడడానికి ఆహ్వానించబడ్డారు. అదెలాగో ఇప్పుడు చూద్దాం.

కొత్త నిబంధనలో భాగమైన సభ్యులు రాజులైన యాజక సమూహంగా ఏర్పడ్డారు. 11. రాజులైన యాజక సమూహంగా ఏర్పడేవాళ్లకు యేసు ఎలా పునాది అయ్యాడు? నజరేయుడైన యేసు మెస్సీయగా ప్రజల మధ్యకు వచ్చాడు. ఆయన దాదాపు 30 ఏళ్ల వయసులో బాప్తిస్మం తీసుకున్నాడు. అలా, తన విషయంలో యెహోవా కలిగివున్న ప్రత్యేకమైన సంకల్పాన్ని నెరవేర్చడానికి ఇష్టపడుతున్నానని చూపించాడు. అప్పుడు యెహోవా ఆయనను "నా ప్రియ కుమారుడు" అని అన్నాడు. ఆ సమయంలో యెహోవా ఆయనను తైలంతో కాదుగానీ పరిశుద్ధాత్మతో అభిషేకించాడు. (మత్త. 3:13-17; అపొ. 10:38) దాంతో, విశ్వాసం చూపించే మానవులందరికీ ఆయన ప్రధానయాజకునిగా, భవిష్యత్తులో వాళ్లను ఏలబోయే రాజుగా నియమించబడ్డాడు. (హెబ్రీ. 1:8, 9; 5:5, 6) రాజులైన యాజక సమూహంగా ఏర్పడేవాళ్లకు ఆయన పునాది అయ్యాడు.

*12. యేసు అర్పించిన బలి వల్ల ఏమి సాధ్యమైంది? విశ్వాసం చూపించే మానవుల పాపాలను పూర్తిగా తీసివేసేందుకు ప్రధానయాజకునిగా యేసు ఎలాంటి బలిని అర్పించగలిగాడు? 'ప్రభువు రాత్రి భోజనాన్ని' మొదలుపెట్టిన సమయంలో తాను సూచించినట్లుగానే యేసు తన పరిపూర్ణ ప్రాణాన్ని బలిగా అర్పించాడు. (హెబ్రీయులు 9:11, 12 చదవండి.) సా.శ. 29లో బాప్తిస్మం తీసుకున్నప్పటి నుండి మరణించేంత వరకు ప్రధానయాజకునిగా యేసు ఇష్టపూర్వకంగా శ్రమలు అనుభవించాడు, శిక్షణ పొందాడు. (హెబ్రీ. 4:15; 5:7-10) పునరుత్థానం చేయబడిన తర్వాత ఆయన పరలోకానికి వెళ్లి తన బలి విలువను యెహోవాకు సమర్పించాడు. (హెబ్రీ. 9:24) అప్పటినుండి, యేసు తన బలిపై విశ్వాసం ఉంచేవాళ్ల తరఫున యెహోవాకు "విజ్ఞాపనము" చేయగలుగుతున్నాడు, నిరంతర జీవాన్ని పొందుతామనే నిరీక్షణతో దేవుని సేవచేయడానికి వాళ్లకు సహాయం చేయగలుగుతున్నాడు. (హెబ్రీ. 7:25) అంతేకాక, యేసు అర్పించిన బలి వల్ల కొత్త నిబంధన అమల్లోకి వచ్చింది.—హెబ్రీ. 8:6; 9:15.*

*13. కొత్త నిబంధనలో భాగమయ్యేందుకు ఆహ్వానించబడిన వాళ్లకు ఏ చక్కని అవకాశాలు దొరుకుతాయి? కొత్త నిబంధనలో భాగమయ్యేందుకు ఆహ్వానించబడినవాళ్లు కూడా పరిశుద్ధాత్మతో అభిషేకించబడ్డారు. (2 కొరిం. 1:21) దానిలో నమ్మకమైన యూదులు భాగమయ్యారు, ఆ తర్వాత అన్యులు కూడా భాగమయ్యారు. (ఎఫె. 3:5, 6).*

కొత్త నిబంధనలో భాగమయ్యే వాళ్లకు ఏ చక్కని అవకాశాలు దొరుకుతాయి? వాళ్లు తమ పాపాలకు నిజమైన క్షమాపణ పొందుతారు. "నేను వారి దోషములను క్షమించి వారి పాపములను ఇక నెన్నడును జ్ఞాపకము చేసికొనను" అని యెహోవా వాగ్దానం చేశాడు. (యిర్మీ. 31:34) న్యాయపరంగా వాళ్ల పాపాలు కొట్టివేయబడతాయి కాబట్టి, వాళ్లు 'యాజక రూపమైన రాజ్యముగా' ఏర్పడే అవకాశం ఉంటుంది. అభిషిక్త క్రైస్తవులను ఉద్దేశించి పేతురు ఇలా రాశాడు, "మీరు చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచిన వాని గుణాతిశయములను ప్రచురముచేయు నిమిత్తము, ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజకసమూహమును, పరిశుద్ధజనమును, దేవుని సొత్తయిన ప్రజలునై యున్నారు." (1 పేతు. 2:9) యెహోవా ఇశ్రాయేలీయులకు ధర్మశాస్త్రాన్ని ఇస్తున్నప్పుడు చెప్పిన మాటలను పేతురు ఎత్తిచెబుతూ, కొత్త నిబంధనలో భాగమయ్యే క్రైస్తవులకు ఆ మాటలను అన్వయించాడు.—నిర్గ. 19:5, 6.

రాజులైన యాజక సమూహం మానవులందరికీ ప్రయోజనం చేకూరుస్తుంది. 14. రాజులైన యాజక సమూహంలోని వాళ్లు ఎక్కడ సేవ చేస్తారు? కొత్త నిబంధనలో భాగమయ్యే వాళ్లు ఎక్కడ సేవచేస్తారు? వాళ్లు ఒక గుంపుగా ఈ భూమ్మీద యాజకులుగా సేవచేస్తారు. అంటే, యెహోవా 'గుణాతిశయములను ప్రచురము చేయడం' ద్వారా, ఆధ్యాత్మిక ఆహారాన్ని అందించడం ద్వారా వాళ్లు ప్రజల ఎదుట యెహోవాకు ప్రాతినిధ్యం వహిస్తారు. (మత్త. 24:45; 1 పేతు. 2:4, 5).

*మరణించి పునరుత్థానం చేయబడిన తర్వాత వాళ్లు క్రీస్తుతో పాటు పరలోకంలో రాజులుగా, యాజకులుగా పూర్తిస్థాయిలో సేవచేస్తారు. (లూకా 22:29; 1 పేతు. 1:3-5; ప్రక. 1:6) దానికి రుజువుగా, పరలోకంలో యెహోవా సింహాసనం దగ్గర ఎంతోమంది ఆత్మ ప్రాణులు ఉండడాన్ని అపొస్తలుడైన యోహాను ఒక దర్శనంలో చూశాడు. 'గొర్రెపిల్లను' ఉద్దేశించి పాడిన 'కొత్త పాటలో' వాళ్లు ఇలా అన్నారు, "నీ రక్తమిచ్చి, ప్రతి వంశములోను, ఆయా భాషలు మాటలాడువారిలోను, ప్రతి ప్రజలోను, ప్రతి జనములోను, దేవునికొరకు మనుష్యులను కొని, మా దేవునికి వారిని ఒక రాజ్యముగాను యాజకులనుగాను చేసితివి; గనుక వారు భూలోకమందు ఏలుదురు." (ప్రక. 5:8-10).*

*ఆ తర్వాత కలిగిన ఒక దర్శనంలో ఆ పరిపాలకుల గురించి యోహాను ఇలా అన్నాడు, "వీరు దేవునికిని క్రీస్తుకును యాజకులై క్రీస్తుతోకూడ వెయ్యి సంవత్సరములు రాజ్యము చేయుదురు." (ప్రక. 20:6) క్రీస్తుతోపాటు వాళ్లు, మానవులందరికీ ప్రయోజనం చేకూర్చే రాజులైన యాజక సమూహంగా ఏర్పడతారు.*

*15,రాజులైన యాజక సమూహంలోని వాళ్లు భూమ్మీదున్న మానవులకు ఎలాంటి ప్రయోజనాలు చేకూరుస్తారు? భూమ్మీదున్న మానవులకు 1,44,000 మంది ఎలాంటి ప్రయోజనాలు చేకూరుస్తారు? ప్రకటన 21వ అధ్యాయంలో వాళ్లు 'గొర్రెపిల్ల భార్య' అని పిలువబడిన పరలోక పట్టణమైన నూతన యెరూషలేముగా చిత్రీకరించబడ్డారు. (ప్రక. 21:9)*

ఆ అధ్యాయంలోని 2 నుండి 4 వచనాలు ఇలా చెబుతున్నాయి, “నేను నూతనమైన యెరూషలేము అను ఆ పరిశుద్ధపట్టణము తన భర్తకొరకు అలంకరింపబడిన పెండ్లికుమార్తెవలె సిద్ధపడి పరలోకమందున్న దేవుని యొద్దనుండి దిగి వచ్చుట చూచితిని. అప్పుడు—ఇదిగో దేవుని నివాసము మనుష్యులతో కూడ ఉన్నది, ఆయన వారితో కాపురముండును, వారాయన ప్రజలైయుందురు, దేవుడు తానే వారి దేవుడైయుండి వారికి తోడైయుండును. ఆయన వారి కన్నుల ప్రతి బాష్పబిందువును తుడిచివేయును, మరణము ఇక ఉండదు, దుఃఖమైనను ఏడ్పైనను వేదనయైనను ఇక ఉండదు, మొదటి సంగతులు గతించిపోయెను.” ఎంత గొప్ప ఆశీర్వాదాలో కదా! మరణం తీసివేయబడుతుంది కాబట్టి దాని వల్ల వచ్చే కన్నీళ్లు, దుఃఖం, ఏడ్పు, వేదన ఇక ఉండవు. అంటే మానవులు పరిపూర్ణులౌతారు, మానవులకూ దేవునికీ మధ్య పూర్తి సమాధానం నెలకొంటుంది. 16 రాజులైన ఈ యాజక సమూహం చేకూర్చే ఆశీర్వాదాల గురించి ప్రకటన 22:1, 2లో ఇంకా ఇలా ఉంది, “స్ఫటికమువలె మెరయునట్టి జీవజలముల నది దేవునియొక్కయు గొఱ్ఱెపిల్లయొక్కయు సింహాసనమునొద్దనుండి ఆ పట్టణపు [నూతన యెరూషలేము] రాజవీధిమధ్యను ప్రవహించుట ఆ దూత నాకు చూపెను. ఆ నదియొక్క ఈవలను ఆవలను జీవవృక్షముండెను; అది నెలనెలకు ఫలించుచు పండ్రెండు కాపులు కాయును. ఆ వృక్షముయొక్క ఆకులు జనములను స్వస్థపరచుటకై వినియోగించును.” ఈ అలంకారిక ఏర్పాట్లతో ‘జనములు’ అంటే మానవులందరూ ఆదాము వల్ల వచ్చిన అపరిపూర్ణత నుండి పూర్తి స్వస్థత పొందుతారు. అప్పుడు నిజంగానే, ‘మొదటి సంగతులు గతించిపోతాయి.’

రాజులైన యాజక సమూహంలోని వాళ్లు తమ పని పూర్తి చేస్తారు. 17. రాజులైన యాజక సమూహంలోని వాళ్లు చివరకు ఏమి సాధిస్తారు? రాజులైన యాజక సమూహం వెయ్యేళ్లు సేవచేయడంతో భూమ్మీదున్న మానవులు పరిపూర్ణులౌతారు. అప్పుడు ప్రధానయాజకునిగా, రాజుగా ఉన్న క్రీస్తు వాళ్లను యెహోవాకు అప్పగిస్తాడు. (1 కొరింథీయులు 15:22-26 చదవండి.) దాంతో, రాజులైన యాజక సమూహం పని పూర్తౌతుంది.

18. రాజులైన యాజక సమూహాన్ని ఆ తర్వాత యెహోవా ఎలా ఉపయోగించుకుంటాడు? రాజులైన యాజక సమూహాన్ని ఆ తర్వాత యెహోవా ఎలా ఉపయోగించుకుంటాడు? ప్రకటన 22:5 ప్రకారం, వాళ్లు "యుగయుగములు రాజ్యము చేయుదురు." ఎవరిపై రాజ్యం చేస్తారు? దాని గురించి బైబిల్లో లేదు. అయితే వాళ్లు అమర్త్యతను, అక్షయతను పొందుతారు. అంతేకాక, అపరిపూర్ణ మానవులకు సహాయం చేసిన అనుభవం కూడా వాళ్లకుంటుంది కాబట్టి వాళ్లు రాజులుగానే కొనసాగుతారు. యెహోవా తన సంకల్పాలను నెరవేర్చడానికి వాళ్లను ఎప్పటికీ ఉపయోగించుకుంటాడు. 19. క్రీస్తు మరణ జ్ఞాపకార్థ ఆచరణకు హాజరైన వాళ్లందరికీ ఏమి గుర్తుకొస్తాయి? మనం ఈ యేసు మరణ జ్ఞాపకార్థ ఆచరణకు హాజరైనప్పుడు, ఈ ఆర్టికల్‌లో చర్చించిన బైబిలు బోధలన్నీ మనకు గుర్తుకొస్తాయి. ఆ సమయంలో, ఈ భూమ్మీద మిగిలి ఉన్న కొంతమంది అభిషిక్తులు తాము కొత్త నిబంధనలో భాగమని చూపిస్తూ యేసు శరీరానికి, రక్తానికి చిహ్నాలుగా ఉన్న పులియని రొట్టెను, ద్రాక్షారసాన్ని తీసుకుంటారు.

క్రీస్తు బలికి సూచనగా ఉన్న ఆ చిహ్నాలను చూసినప్పుడు, దేవుని నిత్య సంకల్పంలో తమకు ఉన్న గొప్ప సేవావకాశాలు, బాధ్యతలు వాళ్లకు గుర్తుకువస్తాయి. మానవులందరికీ ప్రయోజనం చేకూర్చడానికి రాజులైన యాజక సమూహాన్ని ఏర్పాటు చేసినందుకు యెహోవాపట్ల ప్రగాఢమైన కృతజ్ఞతతో మనమందరం క్రీస్తు మరణ జ్ఞాపకార్థ ఆచరణకు హాజరౌదాం. రాజులైన యాజక సమూహంలోని వాళ్లు మానవులందరికీ శాశ్వత ప్రయోజనాలు చేకూరుస్తారు.

కనుక పాతనిబంధనలోని యాజకత్వము యొక్క అవగాహన నూతన నిబంధన లోని ఆత్మసంబంధమైన క్రైస్తవ యాజకత్వమును సరిగా నిర్వర్తించుటకు ప్రయోజనకరమైన యున్నది. ఈ కారణమున పాత నిబంధన యాజకుల జీవిత వివరణను దేవుడు పరిశుద్ధ గ్రంథంలో వ్రాయించాడు. పాత నిబంధన యాజకుల జీవితములను మనము పరిశీలిస్తూ, ఆనాటి యాజకుల జీవితములో ను మరియు యాజకత్వము లోనూ లోటుపాట్లను, పరిస్థితులను అవగాహన చేసుకోవడం ఎంతో అవసరమైనది. కాబట్టి పాత నిబంధన యాజకుల జీవిత వివరములను పరిశీలన చేద్దాము. నూతన నిబంధన యాజకులముగా పిలువబడుతున్న మనము దేవుని చిత్తమును జరిగించుటలో విజయమును పొందుకుందాము.

## 3. యాజకుల జీవితముల నుండి గ్రహించిన విషయములు.

***యాజకుడైన సమూయేలు జీవితము నుండి గ్రహించిన విషయములు.***

***1సమూయేలు 2:35.*** *హన్నాకు ఒక కుమారుడు పుట్టాడు. ఆమె ఆ బాలునికి సమూయేలు అని పేరు పెట్టింది. బాలుడు తల్లిదగ్గర పాలు త్రాగడం మానగానే హన్నా వాడిని షిలోహులోని దేవుని మందిరానికి తీసికొని వెళ్ళింది. "యెహోవా నా మనవి ఆలకించాడు. నాకు కుమారుణ్ణి అనుగ్రహించాడు. కాబట్టి నేను ఈ బాలుణ్ణి యెహోవాకే ప్రతిష్ఠిస్తున్నాను" అని మ్రొక్కింది. ఆ బాలుణ్ణి యాజకుడైన ఏలీ దగ్గర వదిలి వెళ్ళిపోయింది. బాలుడైన సమూయేలు దేవునికి, మనుష్యులకు అనుకూలంగా జీవింపసాగాడు.*

*ఏలీకి హోఫ్నీ, ఫినెహాసు అను యిద్దరు కుమారులు వున్నారు. వారు యాజక ధర్మం విస్మరించి దేవునికి అర్పించే మాంసములో మంచి దానిని ముందే తీసికోసాగారు. అంతేకాక మందిరంలో సేవచేసే స్త్రీలతో వ్యభిచారం చేయసాగారు. కనుక వారిపై యెహోవా దేవునికి చాల కోపం వచ్చింది. ఆయన ఒక దైవజనుని ద్వారా ఈ హెచ్చరిక చేశాడు. "నీ కుమారులిద్దరు ఒకే రోజు మరణిస్తారు. నీ తరువాత ఒక విశ్వాసపాత్రుడైన యాజకుడు నియమించబడతాడు." ఒక రాత్రి సమూయేలు పండుకొని వున్నాడు. అప్పుడు దేవుడు సమూయేలూ, సమూయేలు అని రెండుసార్లు పిలిచాడు.*

సమూయేలు ఏలీ తనను పిలిచాడనుకొన్నాడు. కానీ ఏలీ - "నేను నిన్ను పిలువలేదు. దేవుడే పిలిచి వుంటాడు. ఆయన నీతో చెప్పే మాటలు విని, రేపు ఉదయం నాతో చెప్పు" అన్నాడు. దేవుడు సమూయేలును పిలిచి మాట్లాడాడు. తాను ఏలీ కుమారులను నాశనం చేయబోతున్నానని, వారి యింటికి నిత్యమైన శిక్షను విధించబోతున్నానని చెప్పాడు. సమూయేలు దేవుడు చెప్పిన మాటలు ఏలీకి చెప్పాడు. సమూయేలు పెద్దవాడైన తర్వాత ఇశ్రాయేలు ప్రజలకు ప్రవక్తగా చాల ప్రసిద్ధి పొందాడు. యెహోవా ఆయనకు తోడుగా వున్నందున ఆయన పలికిన మాటలన్నీ నెరవేరుతుండేవి.

ఫిలిపీయులు ఇశ్రాయేలీయులను ఓడించి, యెహోవా మందసాన్ని ఎత్తుకొనిపోయారు. మందసాన్ని అంటిపెట్టుకొని వున్న హోఫ్నీ, ఫినెహాసులు చంపబడ్డారు. కుమారులు సంహరింపబడినారన్న వార్త వినిన ఏలీ వెనుకకు పడి, మెడ విరిగి చనిపోయాడు. చనిపోయినపుడు ఆయన వయస్సు 90 సంవత్సరములు.

ఫిలిష్తీయులు యెహోవా దేవుని మందసాన్ని అష్టాదులో వున్న తమ దేవతయైన "దాగోను" గుడిలో వుంచారు. మరుసటి రోజు ఉదయం దాగోను దేవత బోర్లాపడి వుండటం చూశారు. రెండవ రోజు కూడా దేవత మందసం ఎదుట క్రిందపడి వుంది. దాని తల, రెండు అరచేతులు కొంచెం దూరంలో పడి వున్నాయి. మొండెము మాత్రం మిగిలి వుంది. ఆ దేశంలో ప్రజలు గడ్డల రోగంతో చచ్చిపోతున్నారు వాళ్లు యెహోవాకు భయపడి, ఆయనమందసాన్ని గాతుకు పంపించారు.

గాతు వారు ఎనుకు, ఎక్రోను వారు ఇశ్రాయేలురాజ్యంలోని బెల్లెహేముకు పంపించారు. మందసము వెంట 5 బంగారు గడ్డలను 5 బంగారు చుంచులను (పంది కొక్కులను) అపరాధార్ధ అర్పణగా పంపించారు. ఇశ్రాయేలీయులు మందసాన్ని గిబియాలోవుంచారు. సమూయేలు ప్రజలకు బయలు దేవతలను, అపారోతు దేవతలను తీసి పారవేయండి. యెహోవానే సేవించండి" అని బోధించాడు. ప్రజలందరు ఆయన బోధను అనుసరించారు. సమూయేలు బేతేలు, గిల్గాలు, యిస్పా, రామా అను చోట్లలో వుంటూ, ఇశ్రాయేలు ప్రజలకు న్యాయం తీరుస్తూ వుండేవాడు. సమూయేలు వృద్ధుడైపోయాడు. ఇశ్రాయేలు ప్రజలు ఆయనతో "మమ్ములను పరిపాలించడానికి ఒక రాజును ఎన్నిక చేయ"మని విన్నవించారు. అందుకు ఆయన "రాజులు మీ సంతానాన్ని సేవకులుగా, రౌతులుగా, సైనికులుగా, రైతులుగా ఉపయోగించుకొంటారు. ఎక్కువ పని చేయిస్తారు. మీ కుమార్తెలను దాసీలుగా చేసికొంటారు. మీ పంటలో పదియవ భాగం పన్ను రూపంలో తీసికొంటారు. కనుక మీకు రాజు అవసరం లేదు" అని వివరించాడు. అయినా ప్రజలు ఆయన మాట వినలేదు. కాబట్టి సమూయేలు యెహోవా సెలవిచ్చిన విధంగా కీషు కుమారుడైన సౌలును రాజుగా అభిషేకించాడు. సమూయేలు ఇశ్రాయేలు ప్రజల చివరి న్యాయాధిపతి, సౌలు మొదటి రాజు. సౌలు రాజు సమూయేలుకు బదులుగా తానే దేవునికి దహనబలి అర్పించాడు. అమాలేకీయులతో యుద్ధం చేసి, బలిష్టమైన పశువులను వెంట తెచ్చుకొన్నాడు.

*(బక్కచిక్కన పశువులను చంపాడు) ఈ రెండు విషయాలలో దేవుని ఆజ్ఞను అతిక్రమించాడు. సమూయేలు సౌలు రాజు దగ్గరికి వెళ్ళి "నీవు దహన బలి కొరకు ఈ పశువులను తెచ్చానని అబద్ధం చెప్పావు. నీవు దేవుని ఆజ్ఞను అతిక్రమించావు. కాబట్టి దేవుడు నీ రాజ్యాన్ని వేరొకరికి యిచ్చి వేస్తాడు" అని ప్రకటించాడు. సమూయేలు బెల్లెహేము గ్రామానికి వెళ్లి యెమయి కుమారులో చిన్నవాడైన దావీదును రాజుగా అభిషేకించాడు. సమూయేలు మరణించిన తర్వాత ప్రజలు అతని మృత శరీరాన్ని రామా పట్టణంలో పాతిపెట్టారు.*

**సమూయేలు యొక్క విశేషతలు :**

*1 సమూయేలు పెద్ద ప్రవక్త చాల భక్తిపరుడు. దేవుని శక్తితో నిండి వున్నవాడు. న్యాయాధిపతులలో చివరివాడు.*

*2.సమూయేలు బాల్యము నుండి దేవునికి విధేయుడైవున్నాడు.*

*3.సమూయేలు సౌలును దావీదును ఇశ్రాయేలు ప్రజలకు రాజులుగా అభిషేకించాడు. దావీదు మహారాజు వంశములోనే యేసుక్రీస్తు జన్మించాడు.*

*4.సమూయేలుతో దేవుడు మాట్లాడాడు.*

***యాజకుడైన మెల్కీసెదెకు జీవితము నుండి గ్రహించిన విషయములు. ఆది 14:18.***

*మెల్కీసెదెకు యాజక క్రమము ఆదికాండములో మొదలై ప్రకటన గ్రంథము వరకూ కనిపిస్తుంది. బైబిల్ మొత్తము ఉన్న క్రమము ఇది. లేవీ క్రమము పాత నిబంధన కు మాత్రమే పరిమితమయ్యింది. ప్రభువైన యేసు క్రీస్తు ఈ మెల్కీసెదెకు క్రమమునకు చెందినవాడు. ఆదికాండము14 అధ్యాయములో 18-20 వచనాలలో మనకు మెల్కీసెదెకు మొదటి సారి కనిపిస్తాడు. అబ్రాహామును ఆశీర్వదించాడు. ఆయన షాలేము రాజు, సర్వోన్నతుడైన దేవునికి యాజకుడు. రాజు – యాజకుడు. ఆ మాటలు మీరు గమనించండి: ఈయన సర్వోన్నతుడైన దేవునికి యాజకుడు. ఈయన యూదులకు మాత్రమే యాజకుడు కాదు. యూదులకు,అన్యులకు అందరికి దేవుడైన సర్వోన్నతుడైన దేవునికి యాజకుడు.*

*ప్రభువైన యేసు క్రీస్తు కూడా అంతే కదా! ఆయన యూదులకు మాత్రమే ప్రధాన యాజకుడు కాదు. విశ్వాసులందరికీ – యూదులయినా, అన్యులైనా – ఆయన ప్రధాన యాజకుడే. మెల్కీసెదెకు – మెల్కీ అంటే రాజు, సెదెకు అంటే నీతి – అంటే ఈయన నీతి గల రాజు. నీతి గల రాజైన యాజకుడు.*

*లేవీ యాజక క్రమములో ఇది సాధ్యపడదు. ఎందుకంటే రాజరికము యూదా గోత్రానికి ఇవ్వబడింది. లేవీ గోత్రికులు రాజులు కాలేరు.*

మెల్కిసెదెకు రాజైన యాజకుడు. ఆయనది రాజరిక యాజకత్వము. 110 వ కీర్తనలో దావీదు రాజు వ్రాశాడు. భవిష్యత్తులో నా కుమారుడు వస్తాడు. ఆయన దేవుడు. ఆయన మెల్కిసెదెకు యాజక క్రమములో వస్తాడు, నిరంతరము మన ప్రధాన యాజకునిగా ఉంటాడు. దావీదు ప్రత్యక్ష గుడారము చూసాడు.లేవీయులను చూశాడు. వారి యాజక ధర్మమును చూశాడు. వారు అర్పిస్తున్న బలులు చూశాడు. వారు చేస్తున్న అర్పణలు చూశాడు. అయితే ఆ లేవీ యాజక ధర్మము మీద ఆయన గురిపెట్టుకోలేదు.

ఆయన దృష్టి మెల్కిసెదెకు యాజక క్రమము మీద ఉంది. ఆయన కుమారుడైన ప్రభువైన యేసు క్రీస్తు క్రమము మీద ఉంది. ఆయన సిలువ మీద చేసే బలి మన అందరి పాపములను కడిగివేయ బోతున్నది. ఈ లేవీయులు చేసే బలులు పాపములను కడిగివేయలేవు, పాపపు శిక్ష నుండి మనలను విడిపించలేవు.

దేవుని ఎదుట నిర్దోషులుగా మనలను తీర్చిదిద్దలేవు, దేవుని ఎదుట నీతిమంతులుగా మనలను తీర్చిదిద్దలేవు. అందుకనే దావీదుకు వాటిమీద నమ్మకము లేదు. 110 కీర్తనలో దావీదు ఏమంటున్నాడంటే – నా కుమారుడు మెల్కిసెదెకు క్రమములో వస్తాడు.

## 4. యాజకుల జీవితమున నుండి ఇతరులకు బోధించే విషయములు.

***యాజకుడైన అహరోను జీవితము నుండి ఇతరులకు బోధించే విషయములు.***

***1దినవృ 24:1.*** *అప్పటికి కొంతకాలంనుండి ఇశ్రాయేలీయులు అరణ్యంలో సంచరిస్తున్నారు. వాళ్ళలో కొంతమంది మోషే నాయకునిగా ఉండడాన్ని, అహరోను ప్రధాన యాజకునిగా ఉండడాన్ని ఇష్టపడలేదు. అలా ఇష్టపడనివాళ్ళలో కోరహు, దాతాను, అబీరాము, 250 మంది ప్రధానులు ఉన్నారు. వాళ్ళంతా మోషే దగ్గరకు వచ్చి, 'మా అందరిపై నిన్ను నువ్వు అధికారిగా ఎందుకు చేసుకున్నావు?' అని అడిగారు.*

*మోషే కోరహుతో అతని అనుచరులతో, 'రేపు ఉదయం మీరు ధూపార్తులను తీసుకొని, వాటిలో ధూపాన్ని వేసి, యెహోవా మందిరానికి రండి. యెహోవా ఎవరిని ఎన్నుకుంటాడో చూద్దాం' అని చెప్పాడు.*

*మరుసటి రోజు కోరహు, అతని 250 మంది అనుచరులు మందిరం దగ్గరకు వచ్చారు. వాళ్ళను బలపరచడానికి వేరేవాళ్ళు కూడా చాలామంది వచ్చారు. యెహోవాకు చాలా కోపం వచ్చింది. 'ఈ చెడ్డ మనుష్యుల గుడారాల దగ్గరనుండి దూరంగా వెళ్ళండి. వాళ్ళ వస్తువులలో దేనిని తాకవద్దు' అని మోషే చెప్పాడు. ఆ మాట విని ప్రజలు కోరహు, దాతాను, అబీరాముల గుడారాల దగ్గరనుండి దూరంగా వెళ్ళారు.*

అప్పుడు మోషే, 'దీన్నిబట్టి యెహోవా ఎవరిని ఎన్నుకున్నాడో మీరు తెలుసుకుంటారు. నేల నోరు తెరచి ఈ చెడ్డవాళ్ళందరిని మ్రింగివేస్తుంది' అన్నాడు.

మోషే మాట్లాడడం ముగించిన వెంటనే నేల తెరుచుకుంది. కోరహు గుడారం, అతని సంపద, దాతాను, అబీరాము, వాళ్ళతో ఉన్నవాళ్ళంతా నేలలోకి దిగిపోయారు. నేల మళ్ళీ మూసుకుంది. నేలలోకి దిగిపోతున్న వారి అరుపులు విని ప్రజలు 'పరుగెత్తండి! భూమి మనలను కూడా మ్రింగివేస్తుందేమో!' అని కేకలు వేశారు.

కోరహు, అతని 250 మంది అనుచరులు ఇంకా మందిరం దగ్గరే ఉన్నారు. కాబట్టి యెహోవా అగ్ని పంపగా వాళ్ళందరూ దహించబడ్డారు. అప్పుడు యెహోవా, చనిపోయినవాళ్ళ ధూపార్తులను తీసుకొని వాటితో బలిపీఠానికి ఒక పలుచని తొడుగును చేయించమని అహరోను కుమారుడైన ఎలియాజరుకు చెప్పాడు. ఆ బలిపీఠపు తొడుగు, అహరోను ఆయన కుమారులు తప్ప యెహోవాకు మరెవరూ యాజకత్వాన్ని చేయకూడదు అని చూపించేందుకు ఇశ్రాయేలీయులందరికి ఒక హెచ్చరికగా పనిచేసింది.

అయితే యెహోవా తాను అహరోనును, ఆయన కుమారులను మాత్రమే యాజకులనుగా ఎంపిక చేసుకొన్నానని స్పష్టం చేయాలనుకున్నాడు. అందుచేత ఆయన మోషేతో, 'ఇశ్రాయేలులోని ప్రతి గోత్రానికి చెందిన ప్రధానులు ఒక కర్రను తీసుకురావాలి. అహరోను లేవీ గోత్రం తరఫున తన కర్రను తీసుకురావాలి.

*తర్వాత ఆ కర్రలన్నింటిని గుడారంలో నిబంధన మందసము ఎదుట పెట్టాలి. నేను ఎన్నుకున్న వ్యక్తి కర్రకు పువ్వులు పూస్తాయి' అని చెప్పాడు. మరుసటి రోజు ఉదయం మోషే వెళ్ళి చూసేసరికి, అహరోను కర్రకు పువ్వులు పూసి, బాదం పండ్లు కాశాయి! సంఖ్యాకాండము 16:1-49; 17:1-11; 26:10.1.*

*అభిషేకము అంటే ఏమిటి ? అభిషిక్తుడు అంటే ఎవరు ? అభిషేకించబడ్డవాడు రక్షకుడు కాగలడా?*

*1.అభిషేకము అంటే బైబిల్ ప్రకారం దేవుని సంబంధమైన ఒక ప్రత్యేకమైన పని కోసం నియమించబడటం. 2.అభిషిక్తుడు అంటే కూడా ఇదే అర్ధం వస్తుంది. దేవుని పని కొరకు ప్రత్యేకించబడిన వ్యక్తి అని అర్ధం వస్తుంది. అభిషేకం రెండురకాలుగా బైబిల్ లో ఉంది. 1.ధర్మశాస్త్రం ప్రకారం, 2.నూతన నిబంధన ప్రకారం . ధర్మశాస్త్రం ప్రకారం అభిషేకతైలం ఎలా ఉండాలో నిర్గమ =30:32,33 లో దేవుడు తెలియజేశాడు. ధర్మశాస్త్రం ప్రకారం తైలం ద్వారా నిర్దేశించబడిన వ్యక్తులు అభిషేకం చేస్తారు.సౌలు,దావీదు మొదలగువారు ఈ విధంగా అభిషేకం పొందారు. ఈ అభిషేకం వ్యక్తులకు మాత్రమే కాక ,దేవుని ఆరాధనలో ఉపయోగించే వస్తువులకు కూడా అభిషేకం చేస్తారు. Exodus(నిర్గమకాండము) 40:9,10,11,13,15,16. 1.మరియు నీవు అభిషేకతైలమును తీసికొని మందిరమునకును దానిలోని సమస్తమునకును అభిషేకము చేసి దానిని దాని ఉపకరణములన్నిటిని ప్రతిష్ఠింపవలెను, అప్పుడు అది పరిశుద్ధమగును.*

*2.దహన బలిపీఠమునకు అభిషేకముచేసి ఆ పీఠమును ప్రతిష్ఠింపవలెను, అప్పుడు ఆ పీఠము అతిపరిశుద్ధ మగును. 3.ఆ గంగాళమునకు దాని పీటకు అభిషేకము చేసి దాని ప్రతిష్ఠింపవలెను. 4.అహరోను నాకు యాజకుడగునట్లు అతనికి ప్రతిష్ఠిత వస్త్రములను ధరింపచేసి అతనికి అభిషేకముచేసి అతని ప్రతిష్ఠింపవలెను. 5.వారు నాకు యాజకులగుటకై నీవు వారి తండ్రికి అభిషేకము చేసినట్లు వారికిని అభిషేకము చేయుము. వారి అభిషేకము తరతరములకు వారికి నిత్యమైన యాజకత్వ సూచనగా ఉండుననెను. 6.మోషే ఆ ప్రకారము చేసెను; యెహోవా అతనికి ఆజ్ఞాపించిన వాటినన్నిటిని చేసెను, ఆలాగుననే చేసెను. నూతన నిబంధన ప్రకారం దేవుడు పరిశుద్దాత్మ తో కూడా అభిషేకం చేశాడు. యేసుక్రీస్తు తన శిష్యులను సువార్త ప్రకటన నిమిత్తం పంపించేటప్పుడు పరిశుద్ధాత్మ తో అభిషేకించి పంపిస్తాడు. అంతేకాదు దేవుని పిలుపు మేరకు సేవకు వచ్చిన దైవ సేవకులు అందరూ దేవుని ఆత్మ తో అభిషేకించబడినవారే. 1 John(మొదటి యోహాను) 2:20*

*అయితే మీరు పరిశుద్ధుని వలన అభిషేకము పొందినవారు గనుక సమస్తమును ఎరుగుదురు. 2 Corinthians(రెండవ కొరింథీయులకు) 1:21. 1.మీతో కూడ క్రీస్తునందు నిలిచియుండునట్లుగా మమ్మును స్థిరపరచి అభిషేకించినవాడు దేవుడే.*

## 5. యాజకుల జీవితములలోని మంచి మరియు దేవునికి వ్యతిరేకమైన విషయాలు.

***యాజకుడైన అహరోను జీవితంలో దేవునికి వ్యతిరేకమైన విషయాలు. నిర్గమ 32:1.***

మోషే వాళ్లను వదిలి వెళ్లిపోయాడని ఇశ్రాయేలీయులు అనుకున్నారు. వాళ్లు అహరోనుతో ఇలా అన్నారు: 'మాకు ఎవరైన నాయకుడు కావాలి. మా కోసం ఒక దేవున్ని చెయ్యి.' అహరోను 'మీ బంగారాన్ని ఇవ్వండి' అని చెప్పాడు. ఆయన ఆ బంగారాన్ని కరిగించి, దానితో దూడ బొమ్మను తయారు చేశాడు. అప్పుడు ప్రజలు 'ఈ దూడే మనల్ని ఐగుప్తునుండి బయటకు తెచ్చిన దేవుడు!' అన్నారు. వాళ్లు ఆ బంగారు దూడను ఆరాధించడం మొదలుపెట్టి పెద్ద పండుగ చేసుకున్నారు. అది తప్పా? అవును, తప్పే. ఎందుకంటే ప్రజలు యెహోవాను మాత్రమే ఆరాధిస్తామని మాటిచ్చారు. కాని ఇప్పుడు వాళ్లు మాట తప్పారు. జరుగుతున్నదాన్ని యెహోవా దేవుడు చూశాడు. ఆయన మోషేతో ఇలా అన్నాడు: 'కిందకు ప్రజల దగ్గరకు వెళ్లు. వాళ్లు నా మాట వినకుండా అబద్ధ దేవుడిని ఆరాధిస్తున్నారు.' మోషే ఆ రెండు పలకలు పట్టుకుని కొండ మీద నుండి దిగాడు. ప్రజలు ఉంటున్న చోటుకు వస్తున్నప్పుడు వాళ్లు పాటలు పాడడం మోషేకు వినిపించింది. ఆ తర్వాత వాళ్లు డాన్స్ చేయడం, ఆ దూడ ముందు వంగి నమస్కారం చేయడం కూడా చూశాడు. మోషేకు చాలా కోపం వచ్చింది. ఆ రెండు పలకలను నేల మీద పడేశాడు. అవి ముక్కలుముక్కలు అయిపోయాయి.

*వెంటనే ఆయన ఆ బొమ్మని తీసేసి నాశనం చేశాడు. అప్పుడు అహరోనును 'ఇంత చెడ్డ పని చేసేలా ప్రజలు నిన్ను ఎలా ఒప్పించగలిగారు?' అని అడిగాడు. అహరోను ఇలా అన్నాడు: 'కోపపడకు. ఈ ప్రజలు ఎలాంటి వాళ్లో నీకు తెలుసు కదా. వాళ్లకు ఒక దేవుడు కావాలని అన్నారు. అందుకే నేను వాళ్ల బంగారాన్ని మంటలో పడేస్తే ఈ దూడలా అయ్యింది!' అహరోను అలా చేయకుండా ఉండాల్సింది. మోషే మళ్లీ కొండ మీదకు వెళ్లి ప్రజలను క్షమించమని యెహోవాను బతిమాలాడు. ఆయన మాట వినాలని అనుకున్న వాళ్లను యెహోవా క్షమించాడు. నాయకుడైన మోషే చెప్పినట్టు వినడం ఇశ్రాయేలీయులకు ఎంత ముఖ్యమో మనం అర్థం చేసుకోవాలి. "నీవు దేవునికి మ్రొక్కుబడి చేసికొనినయెడల దానిని చెల్లించుటకు ఆలస్యము చేయకుము; బుద్ధిహీనులయందు ఆయన కిష్టములేదు. నీవు మ్రొక్కుకొనినదాని చెల్లించుము."—ప్రసంగి 5:4, 5*

***హొప్నీ, ఫినెహాసుల జీవితములలో (వ్యభిచారమనే )చెడ్డ విషయము. 1సమూయేలు 1:3.***

**వ్యభిచరింప వద్దు.* మత్తయి 19:18.*

*పరిశుద్ధ గ్రంధం వ్యభిచారమనే పాపమును అన్ని పాపముల కంటే ఘోరమైన పాపముగా పేర్కొన్నది.* 👉కారణం?*

**ఏ పాపమైనా ఒక్కరి వల్లనే జరుగుతుంది. కాని వ్యభిచారము మాత్రము ఒక వ్యక్తి పాపము చేస్తూ మరొకరిని పాపములోనికి లాగుతుంది.*

*ఒక స్త్రీని మోహపుచూపుతో చూచు ప్రతివాడు అప్పుడే తన హృదయమందు ఆమెతో వ్యభిచారము చేసినవాడగును.* మత్తయి 5:28 (ఒక పురుషుని మోహపుచూపుతో చూచు ప్రతిస్త్రీ అప్పుడే తనహృదయమందు అతనితో వ్యభిచారము చేసినదగును.)

👉*అంటే? చేసినా? చూచినా? రెండూ ఒక్కటేనా?*

👉*కానే కాదు. చేసినదానికీ, చూచినదానికీ శిక్ష ఒక్కటేనా? కానే కాదు.*

👉మరెందుకిలా?

*మోహపు చూపుతో చూస్తే, అది హృదయంలో ముద్రించబడి, ఆతప్పుచెయ్యడానికి శరీరాన్ని బలవంతం చెయ్యొచ్చు. అట్లాంటి చూపులే లేకపోతే? ఆ తప్పు చేసే అవకాశమే లేదు. అందుకే ఆయన వేళ్ళతోసహా ఆ పాపమును పెకిలించి వెయ్యాలని అట్లా చెప్పారు.*

👉అంతేగాని, చేసిన వాడు, చూచినవాడు ఇద్దరూ ఒక్కటే అని మాత్రం తలంచకూడదు. చేసినవాడికి చేసినంత శిక్ష. చూచినవాడికి చూచినంత. 🔺 *వ్యభిచారము అంటే?

▪మోహపు చూపు

▪అనైతికమైన లైంగిక ప్రవర్తన

▪అనైతికమైన సెక్స్

▪హోమో సెక్స్ ( పురుషుడు, పురుషునితో చేసే లైంగిక పాపం)

▪లెస్బినిజం (స్త్రీ, మరొక స్త్రీ తో చేసే లైంగిక పాపం)

▪బూతు బొమ్మలు చూడడం

▪అశ్లీల సాహిత్యం చదవడం

▪అశ్లీల చిత్రాలు చూడడం ద్వారా పొందే ఆనందం. సాతాను స్మార్ట్ ఫోన్లను మన చేతికిచ్చి, వాడు చాలా స్మార్ట్ గా వాడిపని వాడు చేసుకొని పోతున్నాడు.

*ఏదైనా సమాచారం కోసం ఇంటర్ నెట్ ఓపెన్ చేస్తే చాలు. click me, click me అంటూ అశ్లీల చిత్రాలు దర్శనమిస్తూనే ఉంటాయి. పొరపాటున టచ్ చేసామా? అంతే. ప్రమాదంలో పడినట్లే.*

👉 అందుకే, నేటి దినాలలో జారత్వము, వ్యభిచారం, హోమో సెక్స్ ( పురుషుడు మరొక పురుషునితో చేసే లైంగిక పాపం), లెస్బినిజం ( స్త్రీ మరొక స్త్రీ తో కలసి చేసే లైంగిక పాపం) తారా స్థాయికి చేరాయి. ఇవి ఇప్పుడే ప్రారంభం కాలేదు గాని, నాటి నుండి సాతాను మనుష్యుల బలహీనతను ఉపయోగించు కోవడంలో సంపూర్తిగా సఫలమయ్యాడు. ఇప్పుడు మరింత ముందుకు దూసుకుపోతున్నాడు. అనేక దేశాలలో హోమో సెక్స్, లెస్బినిజం చట్ట బద్ధమవుతుంది. ఇష్టపడి చేస్తే, వ్యభిచారం తప్పేమి కాదంటూ న్యాయ స్థానాలు సహితం తీర్పులు వెల్లడిస్తున్నాయి. ఈ తీర్పులతో సాతాను ఎగిరి గంతులు వేస్తూ, రెట్టించిన ఉత్సాహంతో మరింత విజృంభిస్తున్నాడు.

👉 వాడి వలలో ఇప్పటికే చిక్కావో? చిక్కడానికి సమీపంలో వున్నావో? నాకైతే తెలియదు గాని, సాతాను నీమీద సంపూర్ణమైన దృష్టి పెట్టి వుంచాడు అనే విషయం మాత్రం మరచి పోవద్దు. *జారస్త్రీయుండు ఛాయకు పోక నీ మార్గము దానికి దూరముగా చేసికొనుము దాని యింటివాకిటి దగ్గరకు వెళ్లకుము. వెళ్లినయెడల పరులకు నీ యౌవన బలమును క్రూరులకు నీ జీవితకాలమును ఇచ్చివేతువు.* సామెతలు 5:8,9

*వేశ్య లోతైన గొయ్యి పరస్త్రీ యిరుకైన గుంట.* (సామెతలు 23:27 )

*నీ బలమును స్త్రీలకియ్యకుము రాజులను నశింపజేయు స్త్రీలతో సహవాసము చేయకుము.* సామెతలు (31:3)

👉 కానీ, నీవు చెయ్యాల్సింది ఏమిటంటే?

*నీ యౌవనకాలపు భార్యయందు సంతోషింపుము. ఆమె అతిప్రియమైన లేడి, అందమైన దుప్పి.* సామెతలు 5:18,19

ఇంకా వివాహం కాకపోతే, ఆ సమయం వచ్చేవరకు సాతాను వలలో చిక్కకుండా, నిన్ను నీవు కాపాడుకో. అంతేగాని, *వ్యభిచరింప వద్దు.* మత్తయి 19:18

👉 అయితే, నేటి దినాలలో, నూతనమైన, వక్రమైన బోధలు పుట్టుకొస్తున్నాయి. కొందరు రహస్యముగా జొరబడియున్నారు. వారు భక్తిహీనులై మన దేవుని కృపను కామాతురత్వమునకు దుర్వినియోగ పరచు చున్నారు ....* యూదా 1:4

మన మంచి పనులు దేవుని రాజ్యం చేర్చలేవు. కేవలం ఆయన *'కృప'* మాత్రమే నిత్య రాజ్యం చేర్చగలదు. కాబట్టి వ్యభిచారం చేసినా తప్పేమి కాదు. దానికి శిక్షేమి లేదంటూ... ఆయన కృప మనలను రక్షిస్తుంది. మంటి నుండి తీయబడిన శరీరం మన్నై పోతుంది. ఆత్మ మాత్రమే దేవుని యొద్దకు వెళ్తుంది. కాబట్టి, ఆత్మ పరిశుద్ధంగా వుంటే చాలు. నశించిపోయే శరీరానికి పరిశుద్ధత అవసరం లేదు. అనేది వీరి వక్ర బోధ.*

👉 *శరీరం మాలిన్యమైపోయాక, ఆత్మ ఎట్లా పరిశుద్ధంగా వుండగలుగు తుంది?* అది సాధ్యం కానే కాదు. అందుకే పౌలు గారు ఈ రీతిగా మాట్లాడు తున్నారు. *శరీరమునకును ఆత్మకును కలిగిన సమస్త కల్మషము నుండి మనలను పవిత్రులనుగా చేసికొందము.* 2కొరింధీ 7:1

👉 దేవుని కృపకు కూడా కొన్ని పరిధులుంటాయి. నేనెట్లా జీవించినా దేవుని కృప నన్ను రక్షిస్తుందిలే అనుకోవడం అవివేకం.

*ఏలీ కుమారులైన హొప్నీ, ఫీనెహాసు మిక్కిలి దుర్మార్గులయ్యారు. వారు చేసిన ఘోరమైన పాపము ఏమిటంటే? వారు ప్రత్యక్షపు గుడారముయొక్క ద్వారము దగ్గరకు సేవ చేయుటకువచ్చిన స్త్రీలతో శయనించే వారు.* (1 సమూ 2:22) ఫలితం: ఒకే దినాన్న ఇద్దరూ మరణం.

## 6. యాజకుల జీవితములను ప్రభావితం చేసిన విషయాలు.

***తల్లియైన హన్నా భక్తి జీవితం సమూయేలు జీవితమును ప్రభావితం చేసింది.***

*సమూయేలు చరిత్ర గొడ్రాలైన తన తల్లి హన్నాతో మొదలగుచున్నది. పిల్లలు పుట్టకముందు అనేక సంవత్సరములు గొడ్రాళ్ళైయున్న అనేకులనుగూర్చి లేఖనములలో చెప్పబడియున్నది. వారు - శారా, రిబ్కా, రాహేలు మరియు హన్న. వారందరు ప్రార్ధనలో దేవుని వెదకి మరియు దేవుని ప్రణాళికలో ప్రత్యేక స్థానము కలిగిన కుమారులకు జన్మనిచ్చిరి. వారు గొడ్రాలితనమును అంగీకరించలేదు. పిల్లల కొరకు వారు ఎంతో ఆసక్తితో ప్రార్ధించిరి. దేవుడు వారిమొఱ్ఱను ఆలకించెను మరియు దేవుని ప్రత్యేకమైన పనిని నెరవేర్చుటకు వారిలో ప్రతిఒక్కరికీ బిడ్డనిచ్చెను. శిశువులు గర్భములో ఉండగానే చాలామంది తల్లులు వారికొరకు ప్రార్ధించిరి. ఈ విధముగా మిక్కిలి ఆసక్తితో ప్రార్ధించుటవలన లోకములో ఒక బిడ్డ జన్మించుట అనునది ఎంతో అద్భుతమైనది. సమూయేలు ఆవిధముగా జన్మించియున్నాడు. కుమారుని కొరకు హన్న అనేక సంవత్సరములు ప్రార్ధించెను. చివరిగా ఆమె ఈలాగు ప్రమాణము చేసెను "సైన్యముల కధిపతియగు యెహోవా! నీ సేవకురాలనైన నాకు కలిగియున్న శ్రమనుచూచి, నీ సేవకురాలనైన నన్ను మరువక జ్ఞాపకము చేసుకొని, నీ సేవకురాలనైన నాకు మగబిడ్డను దయచేసినయెడల, వాని తలమీద క్షౌరపుకత్తి యెన్నటికి రానియ్యక, వాడు బ్రతుకుదినములన్నిటను నేను వానిని యెహోవాకు అప్పగింతునని మ్రొక్కుబడిచేసికొనెను (1 సమూయేలు 1:11).*

ఇప్పుడు ఆమెలో గొప్ప మార్పు కలిగినది. మొదట "నాకు కుమారుడు కావలెనని" తన అవసరమును మాత్రమే వెదకెను. అప్పుడు ఆమె ఈలాగు చెప్పెను "ప్రభునకు అవసరమున్నది గనుక నాకు కుమారుడు కలిగినయెడల, వానిని ప్రభువునకిచ్చెదను". మన అవసరతలకొరకు ప్రార్థించుట మానుకొని దేవుని అవసరతలకొరకు ప్రార్థించినప్పుడు ప్రార్థనలకు జవాబులు వచ్చుట ఆరంభమగును. "నీ నామము పరిశుద్ధ పరచబడునుగాక" అని మొదట ప్రార్థించవలెనని ప్రభువు చెప్పెను. ఆ సమయములో ఇశ్రాయెలులో గొప్ప ఆత్మీయ అవసరమున్నది. దేవుని ప్రజలు ఆత్మీయముగా ఎంతో వెనుకంజవేసిరి. ఏలీవంటి వారినాయకులు కూడా ఘోరముగా వెనుతిరిగిరి. మోషే తరువాత ఇశ్రాయేలులో ఒక్క ప్రవక్తకూడా లేకుండిరి. ఆ పరిస్థితులలో హన్న అను వ్యక్తి మెలకువగా ఉండెను. ఇశ్రాయేలులో ప్రవక్తయొక్క అవసరమున్నదని ఆమె గుర్తించినది. గనుక హన్నా ఈ విధముగా ప్రార్థన చేయుచూ వచ్చినది. "ప్రభువా నా కుమారుని తలమీదికి క్షౌరపు కత్తి ఎన్నటికి రానియ్యక, వాడు బ్రతుకు దినములన్నిటను నేను వానిని యెహోవావగు నీకు సమర్పింతును. అతడు నీకు సమర్పించబడిన నాజీరుగా ఉండును. ఈ దేశము నీ వైపు తిరుగునట్లు వానిని నీవు ఉపయోగించినట్లయితే, వాడు నీవాడగును". ఆమె ప్రార్థన అంతయును అమె అవసరమునుండి తిరిగి దేవుని అవసరమువైపు మార్చబడెను. అనేక ప్రార్థనలు మన అవసరములకొరకు మాత్రమే చేయుచున్నాము గనుక జవాబుపొందుటలేదు. అటువంటి తల్లికి సమూయేలు పుట్టుట అనునది అద్భుతమైన విషయము.

*తనకు సమూయేలు పుట్టినప్పుడు హన్నా దేవునికి చేసిన వాగ్దానము మరచిపోలేదు. ఆమె తన కుమారుని దేవాలయము దగ్గరకు తీసుకొనివచ్చి ఈలాగు పలికెను, "ఈ బిడ్డను దయచేయుమని యెహోవాతో నేను చేసిన మనవిని ఆయన నాకు అనుగ్రహించెను. కాబట్టి నేను ఆ బిడ్డను యెహోవాకు ప్రతిష్ఠించుచున్నాను. తాను బ్రతుకు దినములన్నిటను వాడు యెహోవాకు ప్రతిష్ఠితుడని చెప్పెను" (1 సమూయేలు 1:27,28). దేవుడు హన్నా ప్రార్థనకు జవాబివ్వడంతో ఆమె సమూయేలును కన్నది. హన్నా మొక్కుబడి చేసుకున్నట్టు, సమూయేలు చిన్నపిల్లవాడిగా ఉన్నప్పుడే గుడారంలో సేవచేసేలా అక్కడికి తీసుకెళ్లింది. ప్రతీ సంవత్సరం ఆమె ఒక చేతుల్లేని అంగీ తయారుచేసి అతని కోసం తీసుకెళ్లేది. ఆ తర్వాత దేవుడు హన్నాను మరో ఐదుగురు పిల్లల్ని ఇచ్చి ఆశీర్వదించాడు. వాళ్లలో ముగ్గురు కొడుకులు, ఇద్దరు కూతుళ్లు.—1 సమూయేలు 2:18-21. హన్నా నుండి మనమేం నేర్చుకోవచ్చు? హన్నా హృదయపూర్వకంగా ప్రార్థించేది కాబట్టి పరీక్షల్ని సహించగలిగింది. 1 సమూయేలు 2:1-10లో ఆమె కృతజ్ఞతతో చేసిన ప్రార్థనను చదివితే, దేవుని మీద ఆమెకు ఎంత బలమైన విశ్వాసం ఉందో తెలుస్తుంది అతనిని ఎన్నటికి ఆమె తిరిగి తీసుకొనబోవుటలేదు. ఆబాలుడు అక్కడనే మోకరించి మరియు ప్రభువును ఆరాధించుటకు ఆమె నేర్పెను. అటువంటి దైవజనురాలు తల్లిగా ఉండుట అద్భుతమైన విషయము. అప్పుడు ఆమె కృతజ్ఞతతో అద్భుతమైన పాటపాడెను (1 సమూయేలు 2:1-10). మరియ కృతజ్ఞతతో పాడిన పాటలో కూడా ఇవే మాటలు ఉన్నవి (లూకా 1:46-55) గనుక హన్న పాట మరియకు ప్రేరణగా యున్నది.*

## 7. యాజకుడైన సమూయేలు జీవితం నన్ను ప్రభావితం చేసింది.

**సమూయేలు గొప్ప ప్రార్థన పరుడు, పవిత్ర జీవితం కలిగిన అతని ప్రార్థన జీవితం మరియు పవిత్రమైన ప్రవర్తన నన్ను ప్రభావితం చేసాయి.**

*"బాలుడైన సమూయేలు నారతో నేయబడిన ఏఫోదు ధరించుకొని యెహోవాకు పరిచర్య చేయుచుండెను." (1 సమూ. 2:18)* చేతుల్లేని అంగీని సమూయేలు వేసుకునేవాడు కాబట్టి *మందిరపు పనుల్లో యాజకులకు సాయపడేవాడని అర్థమౌతుంది. సమూయేలు యాజకుడు కాకపోయినా, మందిర ఆవరణంలో ఉన్న తలుపులను ఉదయాన్నే తెరవడం లాంటి పనులు చేసేవాడు, వృద్ధుడైన ఏలీకి సాయపడేవాడు. అలాంటి పనులను సమూయేలు ఎంతో ఆనందంగా చేసేవాడు. కానీ ఆ తర్వాత జరిగిన కొన్ని విషయాలు ఆ పసిమనసును బాధపెట్టాయి. యెహోవా మందిరంలో ఘోరమైన చెడ్డ పనులు జరుగుతున్నాయి. సమూయేలు తన చుట్టూ చెడు జరుగుతున్నా పవిత్రంగా ఉన్నాడు. (ఎ) హొఫ్నీ, ఫీనెహాసుల్లో ఉన్న పెద్ద లోపం ఏమిటి? (బి) వాళ్లు మందిరంలో ఎలాంటి చెడ్డపనులు చేసేవాళ్లు? సమూయేలు చిన్న వయసులోనే ఎంతో చెడును, మోసాన్ని చూశాడు. ఏలీకి ఇద్దరు కుమారులు. వాళ్లు హొఫ్నీ, ఫీనెహాసు. సమూయేలు రాసిన వృత్తాంతంలో ఇలా ఉంది: 'ఏలీ కుమారులు చెడ్డవాళ్లు. వాళ్లు యెహోవాను లక్ష్యపెట్టలేదు.' (1 సమూ. 2:12, పరిశుద్ధ బైబల్: తెలుగు ఈజీ-టు-రీడ్‌వర్షన్)*

ఈ వచనంలోని రెండు వాక్యాలు ఒకదానితో ఒకటి సంబంధం కల్గివున్నాయి. అందులో, 'చెడ్డవాళ్లు' అని అనువదించిన హెబ్రీ పదాన్ని 'పనికిమాలిన వాళ్లు' అని కూడా అనువదించవచ్చు. హొఫ్నీ, ఫీనెహాసులను చెడ్డవాళ్లని అనడం సబబే. ఎందుకంటే వాళ్లు యెహోవాను లక్ష్యపెట్టలేదు. దేవుని నీతి ప్రమాణాలను, నియమాలను లెక్కచేయలేదు. అలా వాళ్ల పాపాల చిట్టా పెరిగిపోయింది.

యాజకులు ఏయే పనులు చేయాలో, మందిరంలో బలులు ఎలా అర్పించాలో దేవుని ధర్మశాస్త్రం స్పష్టంగా తెలియజేసింది. అందుకు తగిన కారణమే ఉంది! ప్రజలు తన దృష్టిలో పవిత్రులుగా ఉండడానికీ, తన దీవెనలను, మార్గనిర్దేశాన్ని పొందడానికీ దేవుడు చేసిన ఏర్పాటే ఆ బలులు. కానీ హొఫ్నీ, ఫీనెహాసుల తప్పుడు ప్రవర్తన వల్ల మిగతా యాజకులు కూడా బలుల మీద చాలా అగౌరవం చూపించారు.

మందిరంలో జరుగుతున్న చెడు వల్ల సామాన్య ప్రజలకు ఎలాంటి పరిస్థితి ఎదురైవుంటుంది? (బి) ఒక తండ్రిగా, ప్రధానయాజకునిగా ఏలీ ఎలా విఫలమయ్యాడు?

అంత పెద్దపెద్ద తప్పులు జరుగుతున్నా ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. సమూయేలు అదంతా కళ్లు విప్పార్చి చూస్తూ ఉండిపోయివుంటాడు. కాస్త మనశ్శాంతిని, ఆధ్యాత్మిక బలాన్ని పొందాలని కొండంత ఆశతో పరిశుద్ధ మందిరానికి వచ్చిన ఎంతోమంది దీనులు, పేదవాళ్లు, అణచివేతకు గురైనవాళ్లు అవమానంతో, నిరాశతో, బాధతో తిరిగి వెళ్లిపోవడం సమూయేలు చూసివుంటాడు!

హొఫ్నీ, ఫీనెహాసు మందిరంలో సేవ చేయడానికి వచ్చిన కొంతమంది స్త్రీలతో లైంగిక సంబంధాలు పెట్టుకొని యెహోవా నైతిక నియమాలను పెడచెవిన పెట్టారని తెలుసుకున్నప్పుడు సమూయేలుకు ఎలా అనిపించివుంటుందో కదా! (1 సమూ. 2:22) ఈ పరిస్థితులను చక్కదిద్దడానికి ఏలీ ఏదోకటి చేస్తాడని సమూయేలు ఆశించివుంటాడు. ఏలీ కుమారుల చెడుతనం చూసి సమూయేలు ఎంతో నొచ్చుకొనివుంటాడు. తీవ్రరూపం దాలుస్తున్న ఈ సమస్యను పరిష్కరించడానికి సరైన స్థానంలో ఉన్నది ఏలీనే. ఆయన ప్రధానయాజకుడు కాబట్టి మందిరంలో జరుగుతున్న పనులకు ఆయనే బాధ్యుడు. ఒక తండ్రిగా తన కుమారులను సరిదిద్దాల్సిన బాధ్యత కూడా ఆయనకుంది. హొఫ్నీ, ఫీనెహాసు చేస్తున్న పనుల వల్ల వాళ్లకే కాదు ఎంతోమంది ఇతరులకు కూడా హాని జరుగుతోంది. తండ్రిగా, ప్రధానయాజకునిగా ఏలీ తన పాత్రను నిర్వర్తించడంలో విఫలమయ్యాడు. తన కుమారుల మనసు నొప్పించకుండా వాళ్లను కేవలం పైపైనే మందలించి వదిలేశాడు. (1 సమూయేలు 2:23-25 చదవండి.) కానీ వాళ్లకు గట్టి క్రమశిక్షణ అవసరం. నిజానికి, వాళ్లు మరణశిక్షకు తగిన పాపాలు చేశారు. యెహోవా దేవుడుఏలీకి ఎలాంటి తీవ్రమైన సందేశాన్ని పంపించాడు? దానికి ఆయన కుటుంబం ఎలా స్పందించింది? పరిస్థితి విషమించడంతో స్వయంగా యెహోవా దేవుడు జోక్యం చేసుకున్నాడు. తీవ్రమైన తీర్పు సందేశాన్ని ప్రకటించడానికి 'ఒక దైవజనుణ్ణి' (ప్రవక్తను) ఏలీ దగ్గరకు పంపించాడు. ఆయన పేరు బైబిల్లో లేదు.

యెహోవా ఏలీతో ఇలా అన్నాడు: "నాకంటె నీ కుమారులను నీవు గొప్ప చేయుచున్నావు." ఏలీ చెడ్డ కుమారులిద్దరూ ఒకేరోజు చనిపోతారనీ, ఆయన కుటుంబం ఎంతో బాధ అనుభవిస్తుందనీ, వాళ్లు యాజక తరగతిలో తమకున్న గౌరవప్రదమైన స్థానాన్ని కోల్పోతారనీ యెహోవా తెలియజేశాడు. అయితే ఈ హెచ్చరిక వల్ల ఆ కుటుంబంలో ఏమైనా మార్పు వచ్చిందా? లేదని ఆ వృత్తాంతాన్ని చూస్తే తెలుస్తుంది.—1 సమూ. 2:27–3:1. చుట్టూవున్న చెడు పరిస్థితులు సమూయేలు మీద ఏమైనా ప్రభావం చూపించాయా? ఆ చీకటి వృత్తాంతంలో సమూయేలు ప్రగతి, ఎదుగుదల గురించిన మంచి వార్తలు వెలుగు కిరణాల్లా ప్రకాశిస్తున్నాయి. 1 సమూయేలు 2:18లో 'బాలుడైన' సమూయేలు నమ్మకంగా 'యెహోవాకు పరిచర్య చేస్తున్నాడు' అని బైబిలు చెబుతోందని గుర్తుచేసుకోండి. సమూయేలు అంత చిన్న వయసులో కూడా తన జీవితాన్ని యెహోవా సేవకే అంకితం చేశాడు. అదే అధ్యాయంలోని 21వ వచనంలో, మనకు ఎంతో సంతోషం కలిగించే మరో విషయాన్ని చదువుతాం. అదేమిటంటే, 'బాలుడైన సమూయేలు యెహోవా సన్నిధిలో ఎదిగాడు.' సమూయేలు పెరిగి పెద్దవాడవుతున్నకొద్దీ తన పరలోక తండ్రితో ఆయనకున్న సంబంధం కూడా బలపడుతూ వచ్చింది. యెహోవాతో అలాంటి దగ్గరి సంబంధం ఉంటే అన్ని రకాల చెడు ప్రభావాల నుండి తప్పించుకోవచ్చు. చుట్టూవున్నవాళ్లు తప్పులు చేస్తున్నప్పుడు, క్రైస్తవ పిల్లలు సమూయేలును ఎలా ఆదర్శంగా తీసుకోవచ్చు? (బి) సమూయేలు ఎంచుకున్న మార్గం సరైనదని ఎలా చెప్పవచ్చు?

ప్రధానయాజకుడు, ఆయన కుమారులే తప్పు చేయగా లేనిది తాను కూడా తనకు నచ్చినట్లు ఎందుకు జీవించకూడదని సమూయేలు అనుకొని ఉండగలిగేవాడే. అయితే అధికారంలో ఉన్నవాళ్లతో సహా అందరూ తప్పులు చేస్తున్నారు కాబట్టి మనం కూడా పాపం చేయవచ్చని అనుకోవడం సరికాదు. ఈ రోజుల్లో చాలామంది క్రైస్తవ యువతీయువకులు, తమ చుట్టూవున్న వాళ్లలో కొంతమంది ఆదర్శవంతంగా లేకపోయినా తాము మాత్రం సమూయేలును స్ఫూర్తిగా తీసుకుని 'యెహోవా సన్నిధిలో ఎదుగుతున్నారు.'

అలా జీవించడం వల్ల సమూయేలుకు ఏదైనా మంచి జరిగిందా? బైబిలు ఇలా చెబుతోంది: 'బాలుడైన సమూయేలు ఎదుగుతూ దేవుని దయయందు, మనుష్యుల దయయందు వర్ధిల్లుచుండెను.' (1 సమూ. 2:26) ఆయన ఎవరి మాటలకైతే ప్రాధాన్యమివ్వాలో, కనీసం వాళ్లయినా సమూయేలును బాగా ఇష్టపడివుంటారు. సమూయేలు నమ్మకంగా ఉన్నందుకు యెహోవా కూడా ఆయనను చూసి ఎంతో సంతోషించాడు. షిలోహులో జరుగుతున్న చెడునంతటిని దేవుడు తీసివేస్తాడని సమూయేలుకు గట్టి నమ్మకం ఉంది.

"దేవుడు తాను ఏర్పరచుకొనిన వారు దివారాత్రులు తన్నుగూర్చి మొఱ్ఱపెట్టుకొను చుండగా వారికి న్యాయము తీర్చడా?" లూకా 18:7. DL మూడి అనే దైవజనుని కొంత మంది ప్రశ్నించారట మీ విజయ రహస్యమేమిటని? దానికి ఆయన 7 కారణాలున్నాయి అని చెప్తూ... 1. ప్రార్ధన 2. ప్రార్ధన 3. ప్రార్ధన 4. ప్రార్ధన 5. ప్రార్ధన 6. ప్రార్ధన 7. ప్రార్ధన అని చెప్పారట. దీనినిబట్టి అర్ధం చేసుకోవచ్చు.

ప్రార్థన యొక్క ప్రాధాన్యత ఎట్లాంటిదో? విసుగక పట్టుదలతో ప్రార్థించిన ఆ ప్రార్థనా వీరుడు అనేక ఆత్మలను రక్షించగలిగాడు. లూకా సువార్త 18:1-7 వచనాలు చూస్తే యేసు ప్రభువు వారు చెప్పిన ఉపమానం కనిపిస్తుంది. ఒక న్యాయాధిపతి వున్నాడు. • అతడు అన్యాయస్తుడు • అతనికి దేవుడంటే భయంలేదు • మనుష్యులంటే లెక్కలేదు. ఇట్లాంటి వ్యక్తి దగ్గరకు ఒక స్త్రీ నాకు న్యాయం తీర్చమని విసుగక,పట్టువిడువక, మాటి మాటికి వస్తున్న సందర్భములో, అప్పుడు ఆ అన్యాయస్తుడైన న్యాయాధిపతి ఆమెకు న్యాయం తీర్చాలని నిర్ణయం తీసుకున్నాడట. అన్యాయస్తుడైనవాడే ఆమె విన్నపాన్ని ఆలకింపగా, న్యాయవంతుడైన దేవుడు, నీ నా కోసం తన చివరి రక్తపుబొట్టును కూడా కార్చిన దేవుడు నీ ప్రార్థన ఆలకింపడా? ప్రార్థించే మనము దేని నిమిత్తం ప్రార్థిస్తున్నామో? దానిని పొందుకొనేవరకు ప్రార్థించాలి. మనము కొద్ది రోజులు ప్రార్థించి విసిగిపోతాము. అయితే, ఒక విషయం అర్థం కావాలి. విసుగక పట్టుదలతో మనము దేని నిమిత్తం అయితే ప్రార్థిస్తున్నామో? దేవుడు దానిని మనకోసం సిద్ధపరచే సమయంలో, విసిగిపోయి ఇక మన ప్రార్థనకు సమాధానంరాదు అనుకొని, ప్రార్థించడం మానేస్తాము. అందుకే, అనేక ప్రార్థనలకు ప్రతిఫలాలను పొందలేకపోతున్నాము. విసిగిపోవద్దు. ఆయన ఆలస్యము చేస్తాడేమో గాని, అలక్ష్యము చెయ్యడు. ఆ ఆలస్యములో కూడా ఒక మేలు దాగివుంది అనే విషయం మరచిపోవద్దు. ఎప్పుడు మనకు ఏమి కావాలో? మన కంటే ముందుగా ఆయనకే తెలుసు అనే విషయం గుర్తుంచుకోవాలి.

## 8. యాజకుడైన సమూయేలుతో నా జీవితమును పోల్చగలను.

**యాజకుడైన సమూయేలు జీవితములోని కొన్ని సంఘటనలతో, నా జీవితములో జరిగిన కొన్ని సంఘటనలను సరి పోల్చగలను. అతని బాల్యము మరియు యాజకత్వ పరిచర్యలోని కొన్ని సంఘటనలతో నా జీవితమును సరి పోల్చగలను.**

*(1). సమూయేలు తల్లి అతనిని చిన్న వయసులోనే దేవుని మందిరంలో యాజక పరిచర్య కొరకు అప్పగించినది. అతడు అక్కడనే యెహోవా దేవునికి సేవ చేసినాడు. యాజకుడయ్యాడు.*

** నన్ను నా బాల్యంలోనే నా కన్నతల్లి దేవుని సేవ కొరకు సమర్పించారు. అయితే నాకు యుక్త వయసు వచ్చిన తరువాత, దేవుని వాక్యము ద్వారా మారు మనసు పాపక్షమాపణ పొంది, దేవుని ఉన్నతమైన పరిచర్య కొరకు నన్ను నేను ఇష్టపూర్వకంగా సమర్పించుకున్నాను. బాల్యంలోనే ఒక దైవజనుని పర్యవేక్షణలో దేవుని వాక్యమును నేర్చుకొనగలిగాను. సండే స్కూల్ పరిచర్య ద్వారా బాల్యంలోనే దేవుని విషయాలను తెలుసుకోగలిగాను. ఈ విధంగా సమూయేలు బాల్యంలో జరిగినట్లుగా నా చిన్న వయసులో జరగడం ద్వారా సమూయేలు జీవితంలోని ఈ సంఘటనతో నా జీవితాన్ని పోల్చుకో గలుగుతున్నాను.*

*(2). సమూయేలు ప్రార్థన ద్వారా ఇశ్రాయేలు ప్రజలు శత్రువుల నుండి తప్పించుకోవడం చూశాడు. ఆ ప్రజల కొరకు సమూయేలు ప్రార్థన చేశాడు. ప్రార్థన చేయకపోవడం పాపము గా సమూయేలు భావించాడు. ప్రార్థన యొక్క ఆవశ్యకతను సమూయేలు గ్రహించాడు.*

** నా వ్యక్తిగత భక్తి జీవితంలోనూ, దేవుడు అనుగ్రహించిన సంఘ పరిచర్య లోను ప్రార్థన జీవితం యొక్క విలువను గుర్తించాను. సంఘంలోని విశ్వాసుల కొరకు, సమాజంలో రక్షణలేని ప్రజల కొరకు, సంఘము యొక్క ఆత్మీయ క్షేమాభివృద్ధి కొరకు ప్రార్థన చేయుటకు దేవుడు కృప నిస్తున్నారు. ప్రార్థన ద్వారా దేవుడు అనేక కార్యాలు జరిపిస్తున్నాడు.. ప్రార్థన ద్వారా దేవుడు విడుదల కార్యాలను జరిగిస్తున్నాడు. నేను గాని అలాగే ప్రార్థన వలన మేలు పొందిన ఇతర సభ్యులు గాని దేవుని కార్యాలకు సాక్ష్యము తెలియజేయుచున్నాము.*

*(3). సమూయేలు యాజకత్వము చేసి ఉన్నాడు. ప్రవక్తగా న్యాయాధిపతిగా జీవించాడు. ఇశ్రాయేలు ప్రజల మధ్యన దేవుడు సమూయేలు కు ఇచ్చిన ఆధిక్యతలు గొప్పవి.*

** నన్ను కూడా దేవుడు తన ప్రజలకు కాపరి గా నియమించి సంఘ పరిచర్య లో కొనసాగిస్తూ ఉన్నాడు. సువార్త ప్రకటించడానికి సువార్త పరిచర్య లో దేవుడు నన్ను వాడుకుంటున్నాడు. రక్షణ లేని ప్రజల కొరకు ప్రార్థన చేయడానికి దేవుడు నన్ను బలపరుస్తాడు. దేవుని ఆత్మ చేత నడిపించ బడుతున్నాను. చేయుచున్న సేవా పరిచర్య దేవుడు బలభరతంగా మార్చుకున్నాడు. అందుకొరకే దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించు చున్నాను.*

యాజకత్వము విఫలము కాగా దేవుడు ప్రవక్తలను లేపెను. మొదటి ప్రవక్త సమూయేలు. ప్రజల కొరకు ప్రార్ధించక పోతే అది పాపము అవుతుందని భయపడిన ప్రవక్త .సౌలు దేవునిచేత ఎంతగానో ప్రేమించబడి రాజుగా ఎన్నుకోబడినప్పటికీ అవిధేయతకు, అహంబావమునకు చోటు ఇచ్చి దేవుడు ఎంత సమయమును అవకాశము ఇచ్చినప్పటికీ పశ్చాత్తాపము పడుటకు బదులుగా మరింత దీన స్థికికి దిగజారి ఆత్మహత్యకు లోనైనాడు.

సమూయేలు దేవుని హృదయ స్పందనను తనదిగా చేసుకున్నాడు. ప్రజల విషయంలో దేవుడు దుఃఖపడినప్పుడు సమూయేలు కూడా దుఃఖించాడు.

దేవుడు బలులు, త్యాగాలతో కాదు, ఆయన ఆజ్ఞల పట్ల మన విధేయతను బట్టి ప్రసన్నుడు అవుతాడని బైబిల్ స్పష్టం చేస్తోంది. ఒకప్పుడు ఇశ్రాయేలీయులు అరణ్యమార్గంలో వాగ్దాన దేశానికి వెళ్తున్నారు. వారిని అడ్డుకొని, భీకర యుద్ధం చేసిన అమాలేకీయులు నిజానికి తనను అవమానించారని ఇశ్రాయేలీయుల దేవుడు భావించాడు. అందువల్ల యుద్ధం చేసి, పశువులతో సహా సమూలంగా హతమార్చాలని సౌలు చక్రవర్తిని ఆదేశించాడు. సౌలు, అతని సైన్యం యుద్ధం చేసి వారిని గెలిచారు. కానీ వాళ్ళ పశువుల్లో మంచివి కొన్నిటిని తమ రాజ్యానికి తెచ్చుకున్నారు. అలా ఎందుకు చేశారని సమూయేలు ప్రవక్త నిలదీస్తే, దేవునికి బలులు ఇవ్వడానికి తెచ్చామని సౌలు జవాబు ఇచ్చాడు. “దేవునికి నీ బలులు కాదు, తన ఆజ్ఞలపట్ల నీ సంపూర్ణ విధేయత కావాలి” అంటూ సౌలును ప్రవక్త మందలించాడు (2 సమూ 15:22).

సౌలులో లోపించిన ఈ విధేయతే చివరికి అతని పతనానికి కారణమయింది. విశ్వాసి తనను తాను దేవుని సార్వభౌమాధికారానికి సంపూర్ణంగా సమర్పించుకొని, విధేయత చూపడమే దేవుని మహాకార్యాలు జరిగేందుకు నాంది అవుతుంది.

దేవుని సంభాషణల సారాంశమైన బైబిల్ గ్రంథంలో అన్నీ దేవుని ఆజ్ఞలే తప్ప సలహాలు లేవు. 'నిన్నువలె నీ పొరుగువాని ప్రేమించు!' అనేది సలహా కాదు, అది దేవుని ప్రధానమైన ఆజ్ఞ. 'నీ శత్రువును ప్రేమించు!' అనే కొత్త నిబంధన ఆజ్ఞ కూడా సలహా లాంటి బోధ కాదు, అది కచ్చితమైన దైవాజ్ఞ! గణతంత్ర వ్యవస్థలో రాజ్యాంగాన్ని ఎంత తూచా తప్పకుండా పాటించాలో, దేవుని రాజ్యంలో పౌరులుగా విశ్వాసులు కూడా అంతే కచ్చితంగా దేవుని ఆజ్ఞలకు బద్ధులు కావాలి. "నేను చెప్పినట్టు చెయ్యకుండా, 'ప్రభువా, ప్రభువా!' అని నన్ను పిలవడం దేనికి?" అని అందుకే యేసు ప్రభువు ఒకసారి తన అనుచరులను మందలించాడు (లూకా 6 :46). ఆ పరలోకపు మందలింపు ఇంకా దేవుని రాజ్యంలో ప్రతిధ్వనిస్తూనే ఉంది. దేవుని మనసేమిటో తెలుసుకొని, ఆ మేరకు జీవించడమే దేవుడు మనకు నిర్దేశించిన నిత్యజీవన మార్గం. మనను గమ్యానికి చేర్చేది అదే. దేవుని ఆజ్ఞల మేరకు జీవించడమే నిజమైన విశ్వాస జీవితం. దేవుడు ప్రార్థనలకు కాదు, ప్రార్థించే విశ్వాసి జీవితంలోని విధేయతకు ప్రతిస్పందిస్తాడు, జవాబులిస్తాడు.

## 9. ఈ బైబిల్ స్టడీ ద్వారా నేర్చుకున్న విషయాలు.

*ధర్మశాస్త్ర కాలంలో.. రాజై, యాజకత్వం చేయడానికి ప్రయత్నించి భంగపడినవారు*

*1. సౌలు రాజు* (1సమూ 13:8-14)*

*సౌలు సాహసించి దహనబలి అర్పించెను. యాజకుడు చేయవలసిన పని తాను చేయడం వలన, రాజుగా నిరాకరింపబడెను*

*2. యరోబాము రాజు* (1రాజు12:25 - 13:10). ధూపము వేయుటకు బలిపీఠం ఎక్కిన రాజు యరోబాము. అతని సంతతి అందరూ హతమైరి.*

*3. ఉజ్జియా రాజు* (2దిన26:16-21)*

*తన మరణదినము వరకూ కుష్ఠరోగియై యుండెను.*

*నేడు క్రీస్తు - మెల్కీసెదెకు క్రమము చొప్పున రాజై, యాజకత్వం చేయుచున్నాడు.* (హెబ్రీ5:6)*

*నేటి క్రైస్తవులు రాజులైన యాజక సమూహం. (1పేతు 2:9). *యాజకుడు అంటే మన భాషలో పూజారి అని అర్థం. పాత నిబంధన కాలంలో యెహోవా దేవుని మందిరంలో బలులు, అర్పణలు, మొదలైన ఆచారాలు నడిపించడానికి గాను ఇశ్రాయేలీ ప్రజలలో ఉన్న లేవీ గోత్రపు వారిని దేవుడు ప్రత్యేకించుకున్నాడు.*

👉 అయితే ఇతర అన్య జాతుల ప్రజలలో ఉన్న పూజారులను కూడా *యాజకుడు* అని బైబిల్ లో పేర్కొనబడింది. ప్రధానంగా యాజకుని ధర్మం ఏమిటంటే దేవుణ్ణి ఆరాధించి పూజించే విషయాలలో పరిచర్యా ధర్మాన్ని నెరవేర్చడమే. ఈ విధంగా యాజకుడు అనేవాడు దేవునికి అతి సమీపంగా జీవించే అవకాశం ఉన్నవాడు.*

👉 అయితే ఈ యాజకులు దైవ సేవ లో మునిగిపోయి తమ పక్కనే ఉన్న మనుషులు ఎంత ప్రమాదంలో ఉన్నా పట్టించుకోకపోవడాన్ని యేసు క్రీస్తు తప్పుపట్టాడు. సాటి మనిషిని ప్రేమించలేనివాడు దైవ సేవ లో ఎంత మునిగి తేలినా అది వ్యర్థమేనని తేల్చి చెప్పాడు. మనం సాటి మనిషికి సహాయం చేస్తే దేవునికి సేవ చేసినట్లే అని ప్రభువే చెప్పాడు.

👉 *అదే సరియైన యాజకత్వం.*

*యేసు క్రీస్తును సరిగ్గా నమ్ముకున్న వారంతా యాజకులే*. క్రీస్తు ప్రేమను ఇతరుల ఎడల చూపించాల్సిన వారే. అలా చేద్దామా...✍️* మనిషి దేవునికి కృతజ్ఞతలు చెప్పాలి అనుకున్నప్పుడు, తన పాపాలకు క్షమాపణ కావాలి అనుకున్నప్పుడు, ఏదో జంతువునో పక్షినో బలిగా అర్పించడం అనేది కొన్ని వేల సంవత్సరాలుగా ప్రపంచమంతటా, అన్ని తరాలలోనూ జరుగుతూ వస్తోంది.*

👉 రెండువేల సంవత్సరాల క్రితం దైవ మానవుడైన యేసు క్రీస్తు మానవాళి పాపపరిహారార్థమై సిలువలో *బలి* అయ్యేంత వరకు మనుషుల యొక్క *బలులు* యెహోవా దేవుని సన్నిధిలో అంగీకరించబడ్డాయి.

👉 *ఎందుకంటే అవన్నీ మహా బలియాగ పురుషుడైన యేసు క్రీస్తు నే సూచిస్తున్నాయి కాబట్టి. అయితే దేవుడే మనిషిగా పుట్టి, మనుషులందరి స్థానంలో ఒకే ఒక బలిగా సిలువ మీద అర్పించబడిన తరువాత ఇక బలులు అర్పించాల్సిన పని మనుషులకు లేదు.*

*ఆయనకు ఇష్టమైన విదంగా దైవప్రేమ, దైవక్షమాపణ, దైవ పరిశుద్ధత కలిగి, ప్రార్థనా విజ్ఞాపనలు చేస్తూ, యేసు క్రీస్తు గూర్చిన శుభవార్తను ప్రకటిస్తూ మనం జీవిస్తే, మన జీవితాలే సజీవమైన బలియాగాలుగా అంగీకరించబడతాయి. అలా జీవించడమే దేవునికి మనం చేసే అద్భుతమైన ఆరాధన...✍ *ఏదైనా వస్తువును గాని, పదార్థాన్ని గాని భక్తి పూర్వకంగా, ఆరాధనా పూర్వకంగా, కృతజ్ఞతా పూర్వకంగా, దేవునికి అర్పిస్తే ఆ వస్తువును, ఆ పదార్థాన్ని "అర్పణ" అంటారు. జంతువులను, పక్షులను, బలిగా దేవునికి అర్పించేటప్పుడు పాతనిబంధన కాలంలో వాటిని బలి *అర్పణలు* అనేవారు.

👉 *రెండువేల సంవత్సరాల క్రితం దేవుడే మనిషిగా పుట్టి, యేసు క్రీస్తు అనే పేరుతో ముప్పైమూడున్నర సంవత్సరాలు మనుషులమధ్య మనోవాక్కాయ కర్మలలో అతి పరిశుద్ధంగా జీవించి, తన యవ్వనకాలంలో మానవాళి పాప ప్రాయశ్చిత్తార్థమై సిలువలో అతి నీచమైన, ఘోరమైన మరణాన్ని అనుభవించాడు. అది మహాబలి "అర్పణ"*.

*ఇశ్రాయేలీయులు, వాళ్ళ యాజకులు దేవుని భయం లేకుండా విచ్చలవిడిగా జీవిస్తున్న రోజుల్లో ఫిలిష్తీయులతో గొప్ప యుద్ధం జరిగింది. ఆ యుద్ధంలో ఫిలిష్తీయులు విజృంభించి మొదటి రోజే నాలుగువేలమంది ఇశ్రాయేలీయులను హతమార్చారు. దేవుని సన్నిధికి సాదృశ్యమైన మందసం అప్పట్లో షిలోహులోని ఆలయంలో ఉండేది. ఆ మందసం యుద్ధ క్షేత్రంలో తమ వద్ద ఉంటే శత్రువుల మీద తప్పక గెలుస్తామన్న ఆలోచనతో దాన్ని తెప్పించి తమ మధ్యే పెట్టుకున్నారు. అయినా సరే, ఈసారి ముప్పై వేల మంది ఇశ్రాయేలీయులు సైనికులు హతం అయ్యారు. యుద్ధంలో వారి పక్షం చిత్తుగా ఓడిపోయింది. పైగా శత్రువులైన ఫిలిష్తీయులు దేవుని మందసాన్ని చేజిక్కించుకొని ఇశ్రాయేలీయులకు ఘోర పరాభవాన్ని మిగిల్చారు. దేశాన్నీ, తమ ఆత్మ గౌరవాన్నే కాదు, దేవుని మందసాన్ని కూడా కాపాడుకోలేకపోయారన్న అపవాదు భరించలేక వారి ప్రధాన యాజకుడు ఏలీ చనిపోయాడు. అతని కుమారులైన హోఫ్నీ, ఫీనెహాసు అనే ఇద్దరు యాజకులు కూడా యుద్ధంలో చనిపోయారు. దేవుని ప్రజలు దిక్కు తోచని స్థితిలో పడ్డారు (1 సమూ4:1-18).*

*ఇవన్నీ కొద్ది రోజుల్లోనే జరిగిన పరిణామాల్లాగా కనిపించినా, దీని వెనుక నలభై ఏళ్ళ పాటు సాగిన 'ఆత్మీయ పతనం' ఉంది. ఏలీ అనే అత్యంత అసమర్థుడైన ప్రధాన యాజకుడు అటు ఇశ్రాయేలీయులలోనే కాదు, ఇటు తన కుటుంబంలో కూడా దేవుని భయాన్ని నింపలేకపోయాడు. ఫలితంగా, ప్రజల్లో దేవుని భయం కరువై విచ్చలవిడితనం పెచ్చరిల్లింది. దానికి దేవుడు ఉగ్రుడై యుద్ధంలో వారిని ఇలా శిక్షించాడు.*

*దేవుడు తమకు దూరమయినా ఫరవాలేదు, యుద్ధంలో తమతో దేవుని మందసం ఉంటే చాలు అనుకొనే స్థాయికి వాళ్ళు దిగజారారు. ప్రధాన యాజకుడిగా ఏలీ తన ఆధ్వర్యంలో ఉపవాస దినాలు ప్రకటించి, ప్రజలు పశ్చాత్తాప పడేలా చేస్తే ఒకవేళ ఫలితం ఉండేదేమో! కాని అలా నడిపించడంలో కూడా ఏలీ విఫలమయ్యాడు.*

*అసలు దేవాలయంలోనే పరిశుద్ధత లేకపోతే, ఆలయ పరిశుద్ధోపకరణమైన మందసం తమ మధ్య ఉన్నంత మాత్రాన యుద్ధంలో గెలుస్తారా? మందసాన్ని మోసే యాజకుల హృదయాల్లో అసలు దైవ భయమే లేకపోతే, ఆ మందసం గెలుపును ఎలా ఇస్తుంది? అందుకే 'దేవుని భయమే దైవ ప్రజలకు ఐశ్వర్యం' అంటుంది బైబిల్ (యెషయా 33:6).*

*దేవుని ప్రజలుగా విశ్వాసులు దేవుని వాక్యమనే అద్దంలో ఎప్పటికప్పుడు చూసుకొంటూ, తమ ఆత్మీయ స్వరూపాన్ని సరిచేసుకొంటూ, మారు మనసు పొందితేనే దేవుని ప్రసన్నత, తద్వారా జీవితంలో విజయాలు లభ్యమౌతాయి. హృదయంలో దైవ భయం లేని విశ్వాసి పక్షాన దేవుడు ఉండడు.*

*దేవుడు లేని జీవితంలో వినాశనమే తప్ప విజయం ఉండదు, శాంతి సౌఖ్యం అసలే ఉండవు. అందువల్ల నిజమైన పశ్చాత్తాపమే 'దేవుని పాద సాన్నిధ్యం' అనే ద్వారాన్ని మళ్ళీ తెరుస్తుంది, విజయాల జడివాన కురిపిస్తుంది.*

## 10. అవగాహన ముగింపు.

*ఆరాధనలో...ఆత్మసంబంధమైన బలులు అర్పించేవారే నేటి యాజకులు*

*ఆరాధనలో...ఆత్మసంబంధమైన బలులు అర్పించేవారే నేటి యాజకులు - (క్రైస్తవులు)*

👉*మొదటిసారి ఆలయం కట్టిన సొలోమోను, ఆలయ ప్రతిష్ట రోజున ఈ ఆలయంలో దేవుడు నివశించడని తనే ఒప్పుకున్నాడు. (1రాజు 8:27-28)*

👉*రెండోసారి ఆలయం పునఃనిర్మించినపుడు యెహోషువా ఆలయ యాజకుడు. అతని తలమీద కిరీటం పెట్టి, ఆలయం కట్టేవాడు చిగురు అని, అతడే ఆలయం కట్టాలని చెప్పేశాడు (జెక 6:9-13)*

👉*ఆలయం కట్టేది నేననుకున్న రాతితో...*

👉*ఆ రాతితో బాటూ చెక్కుడురాళ్ళు..కావాలి*

👉*మందిరం కట్టేవాళ్ళు అపోస్తలులు, అపో॥ల బోధ*

👉*అక్కడే నేను నివాసం చేస్తానని దేవుడు తేల్చి చెప్పేశాడు.*

👉*ఆ మందిరంలో నీవు యాజకుడవైయుండుట గొప్ప ఏర్పాటు.*

👉*రాళ్ళను అపో॥ ల బోధ ప్రకారం చెక్కాలి.*

👉చెక్కకుండా పెడితే.. పొసగదు.

👉మందిరం నిలవదు.

👉కూలిపోతుంది.

👉మందిరనిర్మాణం సాగదు.

*యాజకులు అంటే...* *ఆత్మసంబంధమైన బలులు అర్పించడానికి సిద్ధపడిన మనస్సు గలవారు. *ఆత్మసంబంధ బలులు*

ఉదాహరణకు కొన్ని....

*1. దేహాన్ని సజీవయాగంగా అర్పించాలి.*(రోమా 12:1)

👉శరీరం చావనీయకుండా, తానే నలిగిపోతూ జీవితాన్ని కొనసాగించే క్రియ ఇది.

👉పౌలు తన శరీరాన్ని నలగగొట్టుకుని, దానిని లోపరచుకున్నాడు. (1కొరిం 9:27)

👉నీ శరీరం నీస్వాధీనం కావాలి.

👉నీ శరీరం నీస్వాధీనంలో ఉండాలి.

👉నీ దేహాన్ని దేవునికి అర్పించాలి. ఇది ఆత్మసంబంధమైన బలి.

👉నీచెయ్యి నిన్ను అభ్యంతరపరిస్తే.. నీ కన్ను, నీ కాలు నిన్ను అభ్యంతరపరిస్తే.. నరికెయ్.. (మార్కు 9:43, మత్త 5:29-30)

👉ఇది బ్రతికుండి బలిఇచ్చుట

👉బ్రతికుంచి బలిచేయుట..

👉నీ శరీరేచ్ఛలు నశింపజేయాలి.

👉నీ అవయవాలు సజీవంగా ఉంటూ బలులు అర్పించాలి. అవి పూర్తిగా నీ స్వాధీనంలో ఉండాలి. ఇవే చెక్కుడు రాళ్ళు అనబడతాయి. ఇటువంటి దానిలోనే దేవుడు నివాసం చేస్తాడు.

👉అభ్యంతరపడని కాళ్ళు, అభ్యంతరపెట్టని చేతులు, కళ్ళు, అవయవాలతో ఇష్టపూర్వకంగా దేవునికి అర్పించే ఆత్మసంబంధ బలి ఇది.

*2. ప్రేమ పూర్వక కానుకలు - దేవునికి ఇష్టమైన బలి* (ఫిలి4:18)

👉అవి మనోహరమైన సువాసనయు, దేవునికి ప్రీతికరమును, ఇష్టమునైన యాగమునై యున్నవి.

👉యాజకులు అక్కరగలవానికి పంచిపెట్టుటకు వీలు కలుగు నిమిత్తము మంచిపనులు చేయుచూ కష్టపడవలెను. (ఎఫె 4:27)

👉మామూలు మానవులు ఈ పని చేయలేరు మానవాతీతులై యుండాలి.

👉క్రొత్తగా జన్మించినవారై యుండాలి. యాజకులై యుండాలి.

👉మొదటి శతాబ్ధంలో ఇదే జరిగింది.

👉క్రైస్తవ్యం ప్రారంభంలో అందరూ తమ చరస్థిరాస్తులు అమ్మి, అక్కరకొలదీ పంచిపెట్టారు.

(అపో 2:45; 4:32-35)

👉 *సహోదరుల అవసరతలలో పాలు పొందడం శాశ్వతమైన సూత్రం*

👉క్రొత్తజన్మ ఎత్తినవారికి పుట్టిన ఆలోచన ఇది.

👉నూతన సృష్టికి సంబంధించిన కార్యక్రమం ఇది.

👉క్రొత్త యాజకత్వం కృప వలన అనుగ్రహించబడినది.

👉యాజకులు యాజకధర్మం జరిగించాలి.

*3. స్తుతియాగము (స్తుతిబలి) చేయాలి* (హెబ్రీ13:15)

👉స్తుతి - యాజకులు చేసే పని

👉యాజకులు వాయిద్యములు వాయించాలి.

👉వాయిద్యములు వాయించకుండా స్తుతిబలి ఉండదు.

👉*నేడు నీ హృదయవీణ మీటాలి.*

👉ఆ శబ్దము *వీణెలు వాయించుచున్న వైణికుల నాదమును పోలినది.* (ప్రక 14:2

👉జయించినవారు *దేవుని వీణలు గలవారై*, పాటలు పాడుచున్నారు. (ప్రక15:2-4)

👉నీ హృదయ వీణ మీటకుండా, పాటలు పాడితే నీవు స్తుతిబలి అర్పించనట్లే..

👉*హృదయంలో పాడుచూ, కీర్తించుచూ..* (ఎఫె 5:19)

👉 *హృదయంతో పాడాలి.* *పాటలలో నీహృదయం ఏకీభవించాలి. నీ హృదయ వీణను మీటాలి. యాజకులు తప్పనిసరిగా ఆరాధనలో ఆత్మసంబంధమైన బలులు అర్పించాలి...ఇంకా ఉన్నాయి.

యాజకులు 'అనేకులను అభ్యంతరపరచారు. (మలాకీ 1:1–2:17).

యెహోవా ఇశ్రాయేలీయులపట్ల తనకున్న భావాలను ఇలా వ్యక్తం చేశాడు: "నేను మీయెడల ప్రేమ చూపియున్నాను." కానీ యాజకులు దేవుని నామాన్ని నిర్లక్ష్యం చేశారు. ఎలా? '[ఆయన] బలిపీఠముమీద అపవిత్రమైన భోజనమును' అర్పించడం ద్వారా, 'కుంటిదానిని రోగముగలదానిని' బలి అర్పించడం ద్వారా వారలా చేశారు.—మలాకీ 1:2, 6-8.

*యాజకులు ‘ధర్మశాస్త్ర విషయములో అనేకులను అభ్యంతరపరచారు.’ ప్రజలు ‘ఒకరియెడల ఒకరు ద్రోహం చేసుకున్నారు.’ కొందరు అన్యస్త్రీలను వివాహం చేసుకున్నారు. ఇతరులు తాము ‘యౌవన కాలమందు పెండ్లిచేసికొన్న భార్యలను’ మోసం చేశారు.—మలాకీ 2:8, 10, 11, 14-16.*

*2:2—దేవుని వాక్యాన్ని పాటించని యాజకుల “ఆశీర్వాద ఫలమును” యెహోవా ఎలా “శపిం[చాడు]”? దేవుడు ఎలా శపించాడంటే, అలాంటి యాజకులు ఇచ్చిన ఆశీర్వాదాలు శాపంగా మారతాయి.*

*2:3—యాజకుల ముఖములమీద ‘పేడ వేయడం’ అంటే అర్థమేమిటి? బలి అర్పించే పశువుల మలాన్ని పాళెం బయటకు తీసుకువెళ్ళి కాల్చివేయాలని ధర్మశాస్త్రం చెబుతోంది. (లేవీయకాండము 16:27) యాజకుల ముఖములమీద పేడ వేయడమంటే యెహోవా వారు అర్పించిన బలులను తిరస్కరించాడనీ, వాటిని అర్పించిన వారిని అసహ్యించుకున్నాడనీ అర్థం.*

*2:13—ఎవరి కన్నీళ్ళతో యెహోవా బలిపీఠం తడిచింది? ఈ కన్నీళ్ళు దేవాలయానికి వచ్చి, యెహోవా యెదుట తమ హృదయాలను కుమ్మరించుకున్న భార్యలవి. వాళ్ళనంతగా బాధపెట్టినది ఏమిటి? యూదులైన వారి భర్తలు చట్టవిరుద్ధమైన కారణాల ఆధారంగా వారికి విడాకులిచ్చి వాళ్ళను వదిలేశారు, బహుశా యౌవనులైన అన్యస్త్రీలను వివాహం చేసుకోవడానికి వారలా చేసివుండవచ్చు.*

*మనకు పాఠాలు: 1:14; 2:17. యెహోవా వేషధారణను సహించడు.*

*2:7-9. సంఘంలో బోధించే బాధ్యతగలవారు తాము బోధించే విషయాలు పరిశుద్ధ లేఖనాలైన దేవుని వాక్యానికి, 'నమ్మకమైన గృహనిర్వాహకుడు' అందించే బైబిలు ఆధారిత ప్రచురణలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలి.—లూకా 12:42; యాకోబు 3:11.*

*2:10, 11. యెహోవా తన ఆరాధకులు "ప్రభువునందు మాత్రమే" వివాహం చేసుకోవాలనే సలహాను గంభీరంగా తీసుకోవాలని కోరుతున్నాడు.—1 కొరింథీయులు 7:39.*

*2:15, 16. సత్యారాధకులు యౌవనమున పెండ్లిచేసుకున్న తమ భార్యలతో తాము చేసిన వివాహ నిబంధనను గౌరవించాలి.*

*'ప్రభువు తన ఆలయమునకు వచ్చును. (మలాకీ 3:1–4:6).*

*'ప్రభువు [యెహోవా దేవుడు] నిబంధన దూత [యేసుక్రీస్తు]'తో కలిసి "తన ఆలయమునకు హఠాత్తుగా వచ్చును." దేవుడు "తీర్పు తీర్చుటకై" తన ప్రజలవద్దకు వచ్చి అన్ని రకాల చెడుపనులు చేసేవారికి వ్యతిరేకంగా దృఢంగా సాక్ష్యమిస్తాడు. అంతేకాకుండా, యెహోవాకు భయపడేవారి కోసం "జ్ఞాపకార్థముగా ఒక గ్రంథము" రాయబడుతుంది.—మలాకీ 3:1, 3, 5,16. "కొలిమి కాలునట్లు" ఉండే యెహోవా దినం రాబోతుంది, అది దుష్టులందరినీ దహించివేస్తుంది.*

ఆ దినం రావడానికి ముందు "తండ్రుల హృదయములను పిల్లల తట్టును పిల్లల హృదయములను తండ్రుల తట్టును త్రి[ప్పడానికి]" ఒక ప్రవక్త పంపించబడతాడు.—మలాకీ 4:1, 5, 6. తన చిత్తానికి లోబడుతూ తన సేవకులు మనస్ఫూర్తిగా ప్రేమతో అర్పించే బలులను యెహోవా ఇష్టపడతాడు. పూర్వకాలాల్లో ఆయన వివిధ జంతుబలులను, ఇతర అర్పణలను ఆమోదించాడు. మోషే ధర్మశాస్త్రం ప్రకారం ఇశ్రాయేలీయులు వాటిని పాపక్షమాపణ పొందడానికి, కృతజ్ఞత తెలియజేయడానికి అర్పించేవారు. క్రైస్తవ సంఘం ఏర్పడిన తర్వాత యెహోవా అలా ఆచారబద్ధంగా వస్తువులను, జంతువులను బలులుగా అర్పించమని కోరలేదు. అయితే, అపొస్తలుడైన పౌలు రోమాలోని క్రైస్తవులకు రాసిన పత్రికలోని 12వ అధ్యాయంలో మనం ఇప్పటికీ బలులు అర్పించాల్సిన అవసరముందని వివరించాడు.

**సజీవయాగం :**

యూదా మతం నుండి వచ్చినా, అన్యమతాల నుండి వచ్చినా వారు తమ క్రియలనుబట్టి కాక, విశ్వాసాన్నిబట్టి దేవుని ముందు నీతిమంతులుగా తీర్చబడతారని స్పష్టం చేశాడు. (రోమా. 1:16; 3:20-24) స్వయంత్యాగపూరితమైన జీవితాన్ని జీవించడం ద్వారా క్రైస్తవులు తమ కృతజ్ఞతను చూపించాలని పౌలు 12వ అధ్యాయంలో వివరించాడు. అందువల్లే, మనం మనసు మార్చుకోవాలి. అయితే, వారసత్వంగా వచ్చిన అపరిపూర్ణత వల్ల మనం 'పాపమరణాల నియమంలోకి' వచ్చాం. (రోమా. 8:2)

*అందుకే మనం మన ఆలోచనా తీరులో ఎన్నో మార్పులు చేసుకోవడం ద్వారా రూపాంతరం పొంది 'మన చిత్తవృత్తియందు నూతనపరచబడాలి.' (ఎఫె. 4:23) దేవుని సహాయం, ఆయన ఆత్మ సహాయం ఉంటేనే మనం పూర్తిగా మారగలుగుతాం. అలా మారడానికి మనం గట్టి కృషి కూడ చేయాలి. అంటే దిగజారిన నైతిక విలువలు, అశ్లీల వినోదం, వక్ర ఆలోచనా విధానం ఉన్న 'ఈ లోక మర్యాదను అనుసరించకుండా' ఉండేందుకు చేయగలిగినదంతా చేయాలి.—ఎఫె. 2:1-3.*

*అంతేకాక, "ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి" తెలుసుకునేందుకు మనం మన ఆలోచనా సామర్థ్యాలను ఉపయోగించాలని పౌలు ప్రోత్సహిస్తున్నాడు. మనమెందుకు ప్రతీరోజు బైబిలును చదివి, దాన్ని ధ్యానిస్తాం? మనమెందుకు ప్రార్థిస్తాం? కూటాలకు హాజరౌతూ, ప్రకటనా పనిలో ఎందుకు పాల్గొంటాం? పెద్దలు ప్రోత్సహిస్తున్నందుకే అలా చేస్తున్నామా? నిజమే, పెద్దలు మనకు ఇచ్చే ఉపదేశానికి రుణపడివున్నాం. అయితే దేవుని పట్ల మనకున్న ప్రగాఢమైన ప్రేమను చూపించేలా ఆయన ఆత్మ మనల్ని ప్రేరేపిస్తుంది కాబట్టి, మనం వాటన్నిటినీ చేస్తాం. అంతేకాక, అలాంటి కార్యకలాపాల్లో పాల్గొంటే దేవుడు ఇష్టపడతాడని మనం పరీక్షించి తెలుసుకున్నాం. (జెక. 4:6; ఎఫె. 5:10) నిజక్రైస్తవులముగా జీవించడం వల్ల మనం దేవుడు ఇష్టపడేవిధంగా జీవించగలుగుతాం అని తెలుసుకుని ఎంతో ఆనందాన్ని, సంతృప్తిని సొంతం చేసుకుంటాం.*

సహోదరీ, సహోదరులారా! పాతనిబంధన పరిచర్యకు, క్రొత్త నిబంధన పరిచర్యకు గల వ్యత్యాసాలను, సారూప్యాలను గమనించారు గదా! క్రొత్తనిబంధన పరిచర్య ఎంతటి మహిమగలదో చూడండి - "ఆయనే మమ్మును క్రొత్తనిబంధనకు, అనగా అక్షరమునకు కాదు గాని ఆత్మకే పరిచారకులమవుటకు మాకు సామర్థ్యము కలిగించియున్నాడు. అక్షరము చంపును గాని ఆత్మ జీవింపజేయును. మరణకరమగు పరిచర్య, రాళ్లమీద చెక్కబడినఅక్షరములకు సంబంధించినదైనను, మహిమతో కూడినదాయెను. అందుకే మోషే ముఖము మీద ప్రకాశించుచుండిన ఆ మహిమ తగ్గి పోవునదైనను, ఇశ్రాయేలీయులు అతని ముఖము తేరిచూడలేకపోయిరి. ఇట్లుండగా ఆత్మసంబంధమైన పరిచర్య యెంత మహిమగలదై యుండును? శిక్షా విధికి కారణమైన పరిచర్యయే మహిమ కలిగినదైతే నీతికి కారణమైన పరిచర్య యెంతో అధికమైన మహిమ గలదగును. అత్యధికమైన మహిమ దీనికుండుట వలన ఇంతకు మునుపు మహిమ కలదిగా చేయబడినది యీ విషయములో మహిమలేని దాయెను. తగ్గిపోవునదే మహిమగలదై యుండిన యెడల, నిలుచునది మరి యెక్కువ మహిమగలదై యుండును గదా." (2కొరింథి 3: 6-11)

"ఇప్పుడైతే దేనిచేత నిర్బంధింపబడితిమో దానివిషయమై చనిపోయినవారమై, ధర్మశాస్త్రము నుండి విడుదల పొందితిమి గనుక మనము అక్షరానుసారమైన ప్రాచీన స్థితి గలవారము కాక ఆత్మానుసారమైన నవీన స్థితి గలవారమై సేవచేయుచున్నాము." (రోమా 7:6) ఇకమీదట కూడా ఆలాగుననే సేవచేయుదము గాక! ఆమెన్.